# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత మాస పత్రిక



Visit TFAS Home Page http://www.tfas.net ❁ Special Issue - 2003

[redacted]

[redacted]

[redacted]

# Stone & Tile Outlet

**Warehouse Outlet - Factory Direct to You**

**Granite** **Marble** **Porcelain**
**Slate** **Ceramic** **Onyx**
**Travertine** **Tumbled Stones** **Jerusalem Gold**

Large Inventory of Slabs and Tiles 50,000 sq.ft Warehouse

2,000 sq. ft. Showroom 100's of colors & styles

In-House Designers Free Estimates Complete Expert Installations

*Also Available*
*Natural Stone-look Porcelains at a fraction of Natural Stone Prices*

Kitchen Countertops Vanities Fireplaces

**OPEN SATURDAY 10:00am to 2:00pm**

Easy access from NJ Tpke, Routes 1, 27, 18, 130 & 287

**475 Jersey Ave**
**New Brunswick, NJ 08901**

Phone: 732-828-0100
Fax: 732-828-6162
**E-mail: sales@stoneandtileoutlet.com**
**www.stoneandtileoutlet.com**

*Your one-stop shop for all of your Natural Stone, Porcelain, and Ceramic Tile floor & wall needs at warehouse outlet prices.*

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)
6, Lake Shore Drive, Parsippany, NJ 07054

# తెలుగు జ్యోతి

సంపుటి : 20 సంచిక : 6

Special Issue 2003



**Board of Trustees 2002 & 2003**

**President**
*Dr. Satyaveni Rao*
6, Lake Shore Drive,
Parsippany, 07054
(973) 887-6152
president@tfas.net

**Vice-President & Cultural Events**
*Mr.Uppala Anantha Sudhaker*
30B, Reading Rd,
Edison, NJ 08817
(732) 906-9460
vicepresident@tfas.net

**Secretary**
*Mr. Bhanu Chivakula*
(732) 767-1955
19 Prestick Way
Edison, NJ 08820
secretary@tfas.net

**Treasurer**
*Ms. Kasinadhuni Radha*
6, David Street
Dover, NJ 07801
(973) 366-2177
treasurer@tfas.net

**Membership Services**
*Mr. Pingali Subba Rao*
(973) 635-2467
membership@tfas.net

**Community Affairs & Special Projects**
*Dr. Kalasapudi Srinivasa Rao*
(718) 347-9070
projects@tfas.net

**Youth & IT Services**
*Mr. Lanka Sreekant*
(908) 730-7127
info@tfas.net

**Advisor**
*Mr. Dama Venkaiah*
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com



**Founder Editor:** Late Dr. Kidambi Raghunath

**Editor:** Dr. Murty P.Bhavaraju, Email: bhavaraju@optonline.net, Phone: (908) 252-9434
**Editorial Committee:** Mr.Anantha Sudhaker Uppala, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr. Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumula, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mr. Rao Potharlanka, Mrs. Prabha Raghunath, Dr. K.V.Rao, Dr.Devarakonda Srinivasa Rao, Dr.Kalasapudi Srinivasa Rao, Dr.Pemmaraju Venugopala Rao


## FROM THE PRESIDENT

Namaste.

Telugu community lost a prominent member Dr. Kidambi Raghunath garu recently. He was considered as the Father of Telugu Jyothi. I hate to have said that in past sentence, as in my opinion, he for ever will remain as the Father of Telugu Jyothi which is a voice and channel for communication in our community. In spite of all the difficulties one faces in this society, he took pride and joy to do this voluntary job. Telugu Fine Arts society is issuing this special edition to honor Raghunath garu. As you will read these articles, you will notice how great of a man he was. Telugu community will miss him, but his memory will be alive forever through Telugu Jyothi.

\- Satyaveni Rao

## విషయ సూచిక


From the President 3
Remembering Nanna - Usha Kidambi 5
మామాట 5
మరోమాట 7
మెఱుపులు: వేమూరి వేంకట రామనాధం 9
అఖండమైన తెలుగు జ్యోతి ..దూసి ధర్మారావు 10
రఘురాముడు లేడాయె.. ఎన్. గోపి.. 11
కర్మయోగి .. గుత్తికొండ రవీంద్రనాథ్ 13
పుష్పాంజలి ...శ్యామల దేవి దశిక 17
మన రఘునాథ్.. అల్లాడ జనార్ధన్ 17
శ్రీకిడాంబి లేడా... రాధికా శాస్త్రి... 19
నాకుపరిచయమైన .. పెమ్మరాజు వేణుగోపాల రావు 21
రఘునాథ్‌గారికి ఆర్ద్రనివాళి... తెన్నేటి సుధాదేవి 22
A Message from Dr. C. Narayana Reddy ... 23
My Friend "Chiranjeevi".R. Jonnada 24
"GEM" from Rayalaseema-Chittaranjan ... 24
A Message from Upendra Chivukula 30
Biography of Dr. Kidambi Raghunath 31
A Message from CMANA. 32
ఆత్మీయతకు మరో పేరు... దివాకర్ పేరి... 33
మారఘునాథ్.. చిలుముల శాంతికుమార్... 34
శ్రద్ధాంజలి ... రాధికా శాస్త్రి... 34
సంగీతాభిమాని... శంకరరావు పోలేపల్లి... 35
Message from Sadguru Sivananda Murty... 35
అమెరికా యిల్లాలి ముచ్చట్లు... కిరణ్మయి... 37
డా. కిడాంబి రఘునాథ్.. స్మృతి... P.S.Rao... 39
పర్సనల్ టచ్... శశి - బోస్ బేతనపల్లి... 39
My Dear nEstaM... Rao Vemuri... 39
ఆరిపోని "తెలుగు జ్యోతి" రఘునాథ్. జె. బాపురెడ్డి... 40
A Dedication ... Rajani Kanukollu... 40
దివ్యసంస్మృతి... శ్రీకాంత్ అప్పలరాజు... 42
"తెలుగు జ్యోతి"కి జ్యోతి... భావరాజు భారతి... 42
రఘునాథ్‌గారి సంస్మృతి ...ప్రసాద్ కాశీనాధుని... 45
కృతజ్ఞతాభివందనములు... పాయిలక్ష్మి... 45
My Memories... Siva Jonnada... 46
శ్రీకిడాంబి రఘునాథ్.. వేమూరి వేంకట రామనాధం.. 47



**ADVERTISEMENT DONATIONS:** Inside Full page: $300, Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December




The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

# IMMEDIATE CARE PSYCHIATRIC CENTER



## What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

## Services

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

## Remembering Nanna
**- Usha Kidambi**

Aside from speaking at Nanna's funeral, writing this article has been the most difficult thing I have ever done. How does one write an obituary for someone who was a part of their lives for so many years? Nanna's sudden passing was a shock to all of us and I am still in disbelief that he is gone. I still feel as though he is on a business trip and will return shortly. Being the only child, I always dreaded the day that I would lose my parents since I thought that I could not share the pain with anyone. Although the pain has been unbearable and will take a very long time to subside, the emotional support we have received from our friends has been tremendous. Amma, Shyam, and I are so blessed to have our friends surround us with warmth and affection, and we are grateful for their presence in our lives. It was indeed comforting and touching to see so many individuals take time off from their busy schedules to attend Nanna's funeral and to express their thoughts and sympathies. I realized, at that time, how much Nanna meant to the community.

Since Nanna's passing, we have taken things one day at a time. As one can imagine, we feel his presence everywhere and every second of every day. Our family would like to extend our deepest gratitude and thanks to every one of you who has supported us and shared our grief. You have helped us cope with the terrible loss and have contributed in so many ways to keep Nanna's memory alive. Below is a poem about how I would like to remember Nanna:

**What Makes a Dad**

God took the strength of a mountain,
The majesty of a tree,
The warmth of a summer sun,
The calm of a quiet sea,
The generous soul of nature,
The comforting arm of night,
The wisdom of the ages,
The power of the eagle's flight,
The joy of a morning in spring,
The faith of a mustard seed,
The patience of eternity,
The depth of a family need,
Then God combined these qualities,
When there was nothing more to add,
He knew His masterpiece was complete,
And so,
**He called it ... Dad**

(Author Unknown)

## మామాట.......

ఈప్రత్యేక సంచికలో కిడాంబి రఘునాథ్ గురించిరాసి, మనమనసులలో ఆయనను చిరంజీవిగా చేసినవారందరికి మాధన్యవాదాలు. "I love Prabha, but my heart is with Jyothi .. that is Telugu Jyothi." ఈవాక్యం రఘునాథ్‌కి తెలుగుజ్యోతి మీద ఉండే ఉత్సాహాన్ని ...ఉద్రేకాన్ని అనికూడా అనవచ్చేమో... తెలుపుతుంది.

మొదటి తెలుగుజ్యోతి సంచిక జనవరి 1984లో వెలువడింది, అంటే 20 ఏళ్ళక్రితం. ఇందులోని తెలుగు కళా సమితి అద్యక్షులు జొన్నాడ రామకృష్ణగారు రాసిన మామాట ఇది: "పాఠక మిత్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు. మీకు మేము ఈశుభసమయంలో తెలుగు కళా సమితి అనేకొత్తసంస్థను, దీనిఆశయములకు చేదోడు వాదోడుగాఉండుటకు "తెలుగు జ్యోతి" అనే క్రొత్తపత్రికను అందజేస్తున్నాము."

తెలుగు జ్యోతి రఘునాథ్, కె.వి. రావు, దామా వెంకయ్య, జొన్నాడ రామకృష్ణ, చలికొండ రామకృష్ణ, మొదలైనవారు కలిసి సృష్టించిన పత్రిక. ఆంధ్రజ్యోతి సంపాదకులు పురాణం సుబ్రహ్మణ్య శర్మగారు సలహా, సహాయం చేస్తానని ప్రోత్సాహించారు తెలుగు జ్యోతి ప్రణాలిక ప్రారంభించేముందు. తరువాత ఆంధ్రజ్యోతిలో మనం short-story competitions మొదలు పెట్టడం, దానికి ప్రతిఏడు ఎవరోఒకరు ధనసహాయం చేయడం జరిగింది.

చేతివ్రాతతో మొదలైన తెలుగు జ్యోతి 1991లో computer scriptకి మారింది రఘునాథ్ చేసిన కృషివలన. అప్పుడువచ్చిన software user-unfriendly కావడం వలన రఘునాథ్ ఎన్నోగంటలు, రోజులు శ్రమపడవలసివచ్చింది మొదట్లో. ఆయన formats చేశాక కె.వి.ఆర్. చారి, తంగిరాల లక్ష్మీనారాయణ, ప్రభ రఘునాథ్, భారతి భావరాజు, మరికొందరు computer script తో సహాయం చేయడం మొదలు పెట్టారు.

తెలుగు జ్యోతి ప్రచురించడానికి తోడుపడినవాళ్ళు ఎంతోమంది ఉన్నారు. మొదట్లో collation/stapling కూడాచేసేవారు.. ఇప్పుడు computer script, sticking labels, zip-code sorting, mailing తప్పకుండా చేయవలసిన పనులు. సంపాదకుడు ఊళ్ళోలేనప్పుడు పత్రికను ప్రచురించడం మరొక బాధ్యత.

తెలుగుజ్యోతి content విషయంలో కొన్ని అభిప్రాయ భేదాలు వచ్చాయి. ముఖ్యంగా ఇండియాలో తెలుగు పత్రికలలో పడిన రచనలను మనం మళ్ళీ తెలుగు జ్యోతిలో వేయడం ఎందుకు అని కొంతమంది ప్రశ్నించారు.. భారతదేశానికి, మనకూ ఉండే వారధి అక్కడినుంచి వచ్చే తెలుగు రచనల వలననే బలంగా ఉంటుందనే నమ్మకంతో రఘునాథ్ ఇండియా రచనలను తెలుగు జ్యోతిలో వేస్తూనేవచ్చారు.

1990-1993లో నేను తెలుగుకళాసమితికి అద్యక్షుడుగా ఉన్నప్పుడు రఘునాథ్, ప్రభ, ఉష నాకు, తెకసకి చేసిన సహాయం ఎప్పటికి మరువలేను.

తెలుగు కళాసమితి కార్యవర్గము నన్ను తెలుగు జ్యోతి సంపాదకుడుగా ఎన్నుకున్నారు. వారికి నామీద ఉన్న నమ్మకానికి నాకృతజ్ఞత. Editorial Committee, ముఖ్యంగా అనంత సుధాకర్, కాశినాధుని రాధ సహాయంతో, మీఅందరి సలహాలతో తెలుగు జ్యోతి సంపాదకత్వాన్ని నిర్వహిస్తూ రఘునాథ్ లేనిలోటు కొంతవరకు తీర్చగలనని ఆశిస్తూ ..... భావరాజు మూర్తి.

# South Indian Specialties

*(Your One-Stop Specialty Store)*

*1655-260 Oak Tree Road (Shop Rite Complex), Edison, NJ 08820*

Phone: (732) 205-0261/0262, Website: www.sisshoping.com

Tue - Fri, 12 noon - 9 pm, Sat - Sun 11 am - 9 pm , Monday Closed

Snacks, Savories, Sweets, Religious Items, Gift Items, Classical Dance Jewelry, Traditional Clothing (Dhothis, Sarees & Pattu Pavadai). Speciality Cooking Aids, Madras Coffee, Festival Packages, Banana Leaves, Books & Magazines (Tamil, Telugu, Kannada, Malayalam), Spices, Condiments & Carnatic Music Accessories etc.

తెలుగువారికి అపురూపమైన, పూతరేకులు, కజ్జికాయలు, బొబ్బట్లు, అత్రిసాలు, నువ్వు, శనగ, కంది, కొబ్బరి, కరివేపాకు, నల్లకారా, పప్పుల, చట్నీ పొళ్లు, గోంగూర, మిరపపండు పచ్చళ్ళు, రుబ్బిన ఇడ్లిపిండి, జి.పుల్లారెడ్డి మిఠాయిలు ఇంకా ఎన్నెన్నో ప్రత్యేకమైన మీకు ప్రీతిపాత్రమైన, అవసరమైన వస్తువులతో అలరారు న్యూజెర్సీలో మొట్టమొదటి దక్షిణ భారత అంగడి.

*Come and experience the splendor of South India*

# GRAND OPENING

Camcorder · Watches · Toys

Cell-Phone · Perfumes · Sumeet

DVD-VCR · Microwave · Ultra

**220-VOLT APPLIANCES**

CORAL · PEARL · JADE · GARNET

**COSMETICS • ROTI-MAKER • WATCH-BATTERY • PHONE-CARDS**

## OAK TREE APPLIANCES

1655-250, Shop Rite Plaza, Oak Tree Road, Edison 08820

**Tel. : 732-767-9111/9116**

# మరోమాట!

-ఉప్పల అనంత సుధాకర్

గత నాలుగు సంవత్సరాలుగా నేను రఘునాథ్ గారికి తెలుగు జ్యోతి పత్రిక ప్రచురణలో సహాయం చేస్తున్నాను. చాలా సార్లు పత్రిక పూర్తి భారం నాకే అప్పజెప్పారు. తను "మామాట" పేరుతో సంపాదకీయం వ్రాస్తూ నాకు "మరోమాట" వ్రాయమని ప్రోత్సహించేవారు. అందుకే ఈ మరో మాట!

తెలుగు జ్యోతి మాసపత్రిక రఘునాథ్ గారి మానస పుత్రిక. జ్యోతి అంటే ఎంతో మమకారం అతనికి ఎన్ని పనులున్నా, ఎంత బిజీగా ఉన్నప్పడికి తెలుగు జ్యోతికి కొంత సమయం తప్పనిసరిగా కేటాయించేవారు. వృత్తిరీత్యా బయట తిరుగు తున్నప్పుడు కూడా ఈ విషయంలో సమయం కేటాయించే వారు. హోటల్‌లలో, విమానాశ్రాయాలల్లో, విమాన ప్రయాణంలోనూ తన లాప్‌టాప్ పై - ఆర్టికల్సు టైపు చేస్తానని నాతో అనేవారు. అలాగే పేజ్ గెటప్‌కై ఒక స్టాండర్డ్ ఏర్పాటు చేసుకొన్నారు. ఎవరైనా టైప్‌డ్ ఆర్టికల్ పంపిస్తే ఈ పద్ధతి పాటించాల్సిందే లేదంటే మాళ్ళీ ఫార్మాట్ చేయడమో, మళ్ళీ టైపు చేయడమో చేసేవారు. ఇలా ఎందుకు చేస్తున్నారని నేనొకసారి అడిగితే రఘునాథ్ గారిచ్చిన సమాధానం, "ఇలా ఫార్మాట్ చేయడం వల్ల, ఈ ఆర్టికల్‌ను ఒక అరపేజీ తగ్గించవచ్చు. మిగిల్చిన అరపేజీలో మరో చిన్న ఆర్టికల్ వేయవచ్చు. తెలుగు జ్యోతిలో ఉన్నవి నలభై పేజీలే. అడ్వర్టయిజ్ మెంట్లు వగైరా పోగా మనకు మిగిలింది ఇరవై పేజీలే. అందుకే మనం వీలైనంత సాహిత్యాన్ని ఈ ఇరవైపేజీల్లో పాఠకులకు అందజేయాలి." తెలుగు జ్యోతి పత్రిక చూస్తే ఈ విషయం మీకు తెలుస్తుంది. అలాగే జ్యోతిలో సినిమాల గురించికాని, మరేదైనా మసాలా ఆర్టికల్సు కాని వేయడానికి ససేమిరా అంగీకరించేవారు కాదు.

తెలుగు కళా సమితి స్థాపనలో ముఖ్యపాత్ర వహించిన రఘునాథ్ గారికి, తె.క.స. అంటే వల్లమాలిన అభిమానం. ఊర్లో ఉన్నట్లయితే తె.క.స. నిర్వహించే ప్రతి కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరయ్యేవారు. హాజరవడమే కాకుండా సలహాలివ్వడం, సహాయం చేయడం చేసేవారు. ఏ పని చేయడానికైనా వెనుకాడేవారు కాదు, ఉదాహరణకు, 2003 సంక్రాంతి పిల్లల కార్యక్రమం అప్పుడు, నేనేం చెయ్యాలి అని నన్నడిగారు. మెమెంటోలు, సర్టిఫికేట్లు పిల్లలకివ్వడం మీరుచూడండి, అని నేచెప్పాను. మూడున్నర గంటల పాటు స్టేజీ వెనకాల కూర్చుని ఓపికగా పిల్లలందరికీ ఇవి అందజేసారు. అలాగే, తె.క.స. కార్యక్రమాల సమయంలో రిజిస్ట్రేషన్ ప్రక్కన ఒక టేబుల్ వేసుకొని తెలుగు జ్యోతి పంపకం చెయ్యడం ద్వారా సంస్థకు కొంత డబ్బు ఆదా చేయడం, చిరునామా తప్పులను సరిదిద్దడం మనమంతా మరిచిపోలేని మరోవిషయం. రఘునాథ్ గారు అంతా తానే అయి, నిర్వహించే మరో కార్యక్రమం "త్రిమూర్తి డే". గత సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహణ విషయం చర్చించడానికై మీటింగ్‌కు పిలిచారు. అప్పుడు ప్రతిచిన్న విషయాన్ని పూర్తిగా వివరిస్తూ 10 పేజీల ఎజెండా తయారు చేసి అందజేసారు. అందులో ఎవరు ఏ పని ఎప్పుడు చేయాలి అన్న విషయం పూర్తి గా వివరించబడింది. ఏ పని అయినా ఒక క్రమపద్ధతితో, ప్లాన్‌గా చేయడం రఘునాథ్ గారి ప్రత్యేకత.

రఘునాథ్‌గారి కార్యదక్షత మరో మచ్చుతునక "సురభి". 2001 తానా ఉత్సవాల సందర్భంగా వెలువరించిన ఈ పత్రికకు సంపాదకుడుగా వ్యవహరించారు. సంపాదకుడిగానే కాకుండా సర్వం తానే అయి "సురభి"ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. "సురభి" రూపకల్పనలో రఘునాథ్‌గారితో కలిసి పనిచేసిన అనుభవం మరిచిపోలేనిది. 300 పైనే పేజీలు కలిగిన ఈ పుస్తకాన్ని కేవలం ఉబుసుపోకకు చదివి పారేసే పుస్తకంలా కాకుండా, ఎల్లకాలం ఉంచుకోదగ్గ విజ్ఞాన గ్రంథంగా ఈ పుస్తకాన్ని మలిచారు. - ఆంధ్రదేశంలో ప్రముఖులెందరినో సంప్రదించి వారిదగ్గరినుండి చక్కటి పద్యాలను, గద్యాలను రాబట్టి, ఇందులో పొందుపరిచారు. సురభి ఆర్టికల్సు చాలావరకు హైదరాబాద్‌లో టైపు చేయబడ్డావి. ఈమెయిల్లో వచ్చిన వీటిని ఫార్మాట్‌చేయడం, తప్పులు దిద్దడం రఘునాథ్‌గారు చేసారు. సమయం తక్కువగా ఉండడంతో రాత్రిల్లు రెండు, మూడువరకు కూడా సమయం వెచ్చించారు కాని నాణ్యత విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించారు. అంతే కాకుండా ఈ లావుపాటి పుస్తకాలు వందకుపైనే హైదరాబాదుకు రవాణాచేసి, అక్కడ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రచయితలకు ప్రతులు అందజేసారు. అదే సమయంలో అక్కడే ఉన్న నన్ను ప్రముఖులెందరో సరసన స్టేజీపైన కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా రఘునాథ్ గారిని సాహితీవేత్తలందరూ ఎంతగానో ప్రశంసించారు.

రఘునాథ్‌గారికి సాహిత్యం అన్నా సాహితీ సమావేశాలన్నా ఎంతో యిష్టం. అడపా దడపా నిర్వహించబడే "సారస్వత సమూహము" లకు తప్పనిసరిగా వచ్చేవారు. అంతే కాకుండా ఏదో ఒకవిషయంపై సోదాహరణ ప్రసంగం చేసేవారు. ఇండియానుండి ఫలానా సాహితీవేత్త వచ్చారు, అతన్ని ఈ సమావేశానికి పిలవండి అని చెప్పేవారు.

మిగతా 44వ పేజీలో...

# GROVE DENTAL CARE

Cosmetic & Family Dentistry

**DR.SABITHA B SUNDARESH MDS, DDS**

**652 GROVE AVE**

**EDISON NJ 08820**

**(732)-549-6082**


We Speak
TELUGU

*FILLINGS
*ROOT PLANING
*CROWNS & BRIDGES
*LAMINATES
*ROOT CANAL
*WHITE FILLINGS
*DENTURES
*WHITENING
* FLOURIDE TREATMENT
*EXTRACTIONS
*PARTIALS
*BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are continently located in the heart of Edsion, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

# మెఱుపులు : స్మరణకు గరువం

- వేమూరి వేంకట రామనాథం

తానే "తెలుగు జ్యోతి" గా వెలిగివెలిగి కాల పురుషుని కనికట్టులో పరం జ్యోతిగా మారిన రఘునాథ్, స్మరణకు గరువం కలిగించే యోగ్యుడు. గుఱుతుకు అవధిలేని మంచితనం గడ్డకట్టి, చివరకు వానినే గడ్డచేసింది. మంచితనానికి, గడ్డకు, రెంటికి పూజ్య - అభినందనమే యీ వాక్యం.

పత్రికా సంపాదకత్వం రెండుప్రక్కల వాడి గల కత్తిపై నాట్యమాడడం వంటిది - అది మంచి నాట్యమయితే. దానికి ప్రతిభ కలిగించేది, పరిశీలనా స్వాతంత్ర్య సామర్థ్యానికి పదును కలిగించేది. పత్రిక సాగుసు ఈ రెంటిపై ఆధారపడి యుంటుంది - ఒక సమితి తరఫున ప్రచురించే వాహికలో ఇది మఱింతగా నిజం. ఈ పరిస్థితిలో అనితరంగా మెప్పుదల గడించిన సంపాదకుడు రఘునాథ్

అతని క్లుప్త సంపాదకీయాలలో మన సంస్కృతికి పట్టంగట్టే ఛణుకులు చాలా ఉండేవి "మీనేస్తం" అని సంతకం చేస్తూ. (ఇచట వెవరింపనవసరం లేని) ఎన్నో మెత్తని పలుకుల గొలుసులు చిలుకుతూ ఉండేవాడు. సద్విమర్శ, సరసమైన వాక్యాలలో వెలువరిస్తే, ఫలితం మంచిది అవుతుందన్న ఊహతో ఈ గొలుసులకు ముత్యాలు, వజ్రాలు తగిలించే వాడు రఘునాథ్

ఈ పత్రిక (తొలుత మఱొక పేరుతో) సుమారు 20 ఏళ్ళు నడిపాడు - తాడిచెట్టులాగా కాదు, నిత్యవసంతకాలపు మామిడి వృక్షంలాగా. ఇంత దీర్ఘకాలం పత్రికను సంపాదించటం ఎంత ఉదాత్తమైన విషయమో, అనుభవంగల వారికి విదితమవుతుంది. నేను ఉస్మానియా విశ్వవిద్యాలయంలో "అప్లయిడ్ ఇకనామిక్ పేపర్సు" అన్న త్రైమాసిక పత్రికను అయిదేండ్లకు మించి నడపలేక పోయినాను; ధనాభావం వలన కాదు, ప్రచురణ యోగ్యములయిన వ్యాసాల అభావం వల్ల! ఈ సమస్యను ఎదుర్కొన్ గలిగాడు రఘునాథ్

తనకు భుక్తినిచ్చే ఉద్యోగం వేఱు; పైగా తఱచుగా విదేశయాత్రలు! అయినా "తెలుగుజ్యోతి" కోసం తాను సమర్పించిన కాయకష్టం ఎంత నిశితము, విపులము అయినదో! ఈ పరిచర్యలో తనకు అన్ని విధాల అర్ధాంగి అయిన ప్రభకు ఉంది. (అలాగే భావరాజు మూర్తికి, భారతికి) విసువులేక తన పిల్లపెళ్ళివలె సర్వాంగసుందరంగా "తెలుగుజ్యోతి"ని సంపాదించాడు రఘునాథ్

ఇదంతా పైకి తన పత్రికాసంపాదకత్వసామర్ధ్యం తెలియచేసినట్లున్నా, దాని ఆంతర్యం ఏమంటే, ఉన్నత సాంస్కృతికస్థాయి కోసం. అతనికి గల దీక్ష; "విదేశం"లో తెలుగుతనం కోసం ఆరాటం ఇవి మూర్తీభవించినవాడు రఘునాథ్

వానితో నాకు "తెలుగుజ్యోతి" భాంధవ్యం చాల యాదృచ్ఛికంగా మొదలయింది. ఒక నాడు ఏదో సంభాషణ క్రమంలో "ఏమండీ! మీరు ప్రతినల తెలుగుజ్యోతిలో ఏదైన వ్రాయరాదా" అని ప్రశ్నార్థకంగా అర్ధన బిగించాడు. నేను "సరే అన్నాను. దాని ఫలితమే మార్చి 1994 నుండి ఈ పత్రికలో వస్తూన్న "మెఱుపులు". వీటికి మొలక ఇతరులెఱుగని మెఱుపు రఘునాథ్ నాతో వానికి ప్రత్యేకత పారస్పర్యం, నేనతని నిక్కడ చూడకమొందే, నాటుకున్నది. నా రిసెర్చి విద్యార్థులలో ఒక ఉత్తముడు (కె.టి. రామాచారి) ఇతనికి మేనమామ, తఱచు నన్ను గుఱించి ప్రశంసాస్ఫోరకంగా తనతో చెపుతూ ఉండేవాడట. నన్ను "తెలుగుజ్యోతి"కి తప్పనిసరి రచయితగా ఆహ్వానించటంలో తానేమీ పొరపాటు చేయటంలేదని ఊహింపగలవాడు రఘునాథ్

ఇక సాంస్కృతికేతర రంగాల పరంగా రెండు మాటలు. "మనవారి"కి సాయంచేయటంలో ఇక్కడి పెద్దలు కొద్దిమందిలో తానొక ఉత్తముడు. ప్రభ కూడ ఉత్తమ సహధర్మచారిణిగా "దేశం కాని దేశంలో" ఉన్న "మన వారి"కి అవసరం ఆదేశించిన సందర్భంలో, తోడు కలిగించగల యువతి. ఎంత దాచిపెట్టుకోదలచినా, పైకి ఉబుకుతున్నది, మూడు నెలల క్రింద నా కుమారుడు కృష్ణ స్వర్గస్థుడయిన సందర్భంలో మాకుటుంబానికి - నాకు ముఖ్యంగా - ఎంత సాంత్వనం చేకూర్చాడో రఘునాథ్

తనకు గల ఆర్థిక సౌభాగ్య. వలన కాదు ఇది ఎందఱికి లేదు? తెలుగు నేల నుండి వచ్చిన యాత్రికులకు ప్రసిద్ధులకుతల్లి తోడుగా ప్రభ; లౌకిక సహాయదాతగా ఎన్నో అజ్ఞాతంగా ఖ్యాతి గన్న వాడు రఘునాథ్

ఇలా వివిధ ప్రజ్ఞులతోను, గుణసంపదతో విలసిల్లిన వానికి మా వేమూరి చంద్రావతిరామనాథం ఛారిటబుల్ ట్రస్టు తరపున ప్రశంసాపత్రం, శాలువా బహుకరించాము కొద్ది సంత్సరాల వెనుక. వాటికి నిస్సందేహంగా అర్హుడీ రఘునాథ్

మఱొక ఉత్తమత్వ సంకేతం పేర్కొంటాను. అనేక సందర్భాలలో. ఉ: తెలుగు సారస్వతసమూకము - "మీరు ఇది చేయాలి, చేస్తారా" అని అడగ బడినప్పుడు "సరే" అని అంటే, ఆమాట గడువులో నిలబెట్టు కొనగల్గిన సత్పురుషుడు రఘునాథ్

ఇది సంక్షిప్తంగా, రఘునాధ్ మీద నాకు తోచిన విషయాల సమర్పణ. ఇన్ని మంచిగుణాలున్నా, అప్పుడే ఎందుకు పైకి పోయినాడో! వాత్సల్యానికి వార్ధి యైన నా కుమారుడు కృష్ణను గుఱించి కూడ నాకిదే ప్రశ్న పొడముతూ ఉంటుంది. సమాధానం : పై వేల్పులకు కూడ వారిని దగ్గఱ చేర్చుకోవాలన్న తహతహ యేమో! (బ్రహ్మ అది ముందే యెఱుగును.) అలాంటి వాడు రఘునాథ్

వ్యక్తిగా శ్లాఘనీయు డవటమే కాక, వ్యక్తిని మించిన సంస్థయే రఘునాథ్ సామర్థ్యం, సరసత్వం, సహాయత్వం, సమయస్ఫూర్తి, సామాజిక దృష్టి, సరి మిశ్రంగా శరీరం దాల్చిన అసాధారణుడు రఘునాథ్ అలాంటి శరీరం ఇచటనే యితరులకు పాఠంగా వదలి, శాశ్వతత్వం గడించావా, అప్పుడే రఘునాథ్..

(October 26, 2003)

# అమెరికాలో అఖండమైన తెలుగు జ్యోతి

- దూసి ధర్మారావు

ఆంధ్రదేశ సంస్కృతి రాజధానిగా అభ్యుదయం సాధిస్తున్న విశాలవిశాఖనగరం. ఆతీరంలో ప్రశాంతమైన దసపల్లాహోటల్ ప్రాంగణంలో 'వేదిక' సభామందిరం. సెప్టెంబరు 12 సాయంత్రం శ్రీరాజాలక్ష్మి ఫౌండేషన్, సెంటర్ ఫర్ పోలిసీ స్టడీస్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ కిడాంబి రఘునాథ్, శ్రీమతి ప్రభలకు స్నేహపూర్వకంగా స్వాగతం పలికారు.

సెంటర్ ఫర్ పోలిసీ స్టడీస్ నిర్వాహకులు ప్రసన్నకుమార్ అధ్యక్షతవహించి ఆప్యాయపూర్వకమైన ముందుమాటలుపలికారు. సద్గురు శివానందమూర్తిగారు అనుగ్రహభాషణంచేశారు. శాస్త్రవేత్తగా, పరిశోధకునిగా, విద్యుత్తుకు శక్తిగా సూర్యశక్తి వినియోగించే ప్రయోగశీలిగా, అన్నిటికీమించి ముప్పైఏళ్ళుగా ఆంధ్ర అమెరికాల స్నేహభావాల వారధిగా, బహుముఖీన ప్రజ్ఞాశాలిగా డాక్టర్ కిడాంబి రఘునాథ్ మానవాళి కందిస్తున్న సేవలను ప్రశంసించారు. "ఆయన అమెరికా వెళ్ళనివారి లాగానే కనిపిస్తారు. అంటే ఆయనకు మన సొంత సంస్కృతి మీద అంత అభిమానం, అంత గౌరవం" అని అభినందించారు. అమెరికాలో సంస్కృతి గురించి ఎవరు మాటాడినా ఏదో రూపంలో డాక్టర్ కిడాంబి పేరు ప్రస్తావన తప్పదని ఆయన అన్నారు. మాతృదేశానికి, మాతృభాషకి అరవై సంవత్సరాల అపురూపమైన సేవలనందించిన డాక్టర్ కిడాంబి, షష్టిపూర్తి ఉత్సవాలు విశాఖలో కూడా జరగడం అభిలషణీయమని, మనమందరం అమెరికా వెళ్ళలేం కాబట్టి ఆయనే ఇక్కడకు రావడం అందరికీ ఆనందం కలిగిస్తుందన్నారు. బహుముఖ ప్రజ్ఞావంతుడైన తెలుగుతల్లి ముద్దుబిడ్డ డాక్టర్ కిడాంబి రఘునాథ్ అని అభినందించారు.

విశాఖపట్టణం, తెలుగు మిత్రులు, సాహితీబంధువు పి. వి. రమణయ్యరాజా తనకి అందించిన ఈ స్నేహ హస్తానికి కృతజ్ఞతగా డాక్టర్ కిడాంబి రఘునాథ్ మాటాడారు. ఆంధ్ర అమెరికా సంస్కృతుల మధ్యగల వ్యత్యాసం వివరిస్తూ, 1958లో తన స్కూలు ఫీజు కట్టడానికి ఒక కట్టెల షాపు యజమాని రూ150/- సహాయం చేశాడని, అలాగే అమెరికా వెళ్ళడానికి 1971లో నిజాం ఛారిటబుల్ ట్రస్టువారు తనకు ట్రావెల్ గ్రాంట్ ఇచ్చారని, ఇలాఏదో ఒక సహాయం ఎవరికైనా చెయ్యాలనే ఆలోచన మన సంస్కృతిలో భాగం అనీ, అమెరికా ప్రజల జీవన విధానంలో ఈ పరోపకారత్వం ఉండదని అన్నారు. "అమెరికాలో అందరూ విదేశాల నుండి వచ్చినవారు. కష్టపడతారు. ఒక క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అలవాటు చేసుకుంటారు. మనలో అది తక్కువ. వాళ్ళు కొన్నినిబంధనలు రూపొందించుకుంటారు. క్రమం తప్పకుండా పాటిస్తారు. మనం నిబంధనల్ని అతిక్రమించడానికి అలవాటు పడతాం. ఒక నిర్ణయం తీసుకున్న తర్వాత దానిని అందరూ పాటించాలి. ఉదాహరణకు ఇరాక్ యుద్ధం లో అమెరికాలో కొందరు ప్రెసిడెంటు నిర్ణయంతో సంతృప్తి చెందలేదు. కాని బాహాటంగా ఎవరూ విమర్శించ లేదు. అది క్రమశిక్షణ. మనం ఆ సాంప్రదాయం అలవాటు చేసుకోవాలి " అన్నారు.

హిందూసంస్కృతి చాలా గొప్పది. అయినా ప్రస్తుతం వస్తున్న సినిమాలు ఆలోచనల్ని ప్రభావితం చేసి స్థాయి దిగజార్చుతున్నాయి, అని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆ తర్వాత సోలార్ ఎనర్జీ వినియోగంపై సుదీర్ఘంగా ప్రసంగించారు. మనకి తెలియకుండానే మూడు శతాబ్దాలనుంచీ సోలార్ ఎనర్జీతోమనం అనేక ప్రయోగాలు చేస్తున్నాం అన్నారు. టర్కీలో మసాన్ మన హైదరాబాదు లాంటిది. ప్రతి ఇల్లూ సోలార్ హీట్ కలిగి ఉంటుంది. గ్రీస్, టర్కీలో కొత్తగా కట్టుకునే ఇళ్ళు సోలార్ ఎనర్జీకి వీలు కల్పించక పోతే ఇళ్ళు కట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వరు. వాటర్ టాంక్‌కి గీజర్ కనెక్ట్ చేస్తారు. ఎండ ఉంటే దానితోనే వేడినీళ్ళు లేకపోతే గీజర్ తోవేడినీళ్ళు. ఇండియాలో రిలయబిలిటీ లేనందున సోలార్ ఎనర్జీ వినియోగంలోకి రావడం లేదు. హాలండ్, జర్మనీ, ఇంగ్లాండ్, ఆస్ట్రియా లాంటి దేశాలలో సోలార్ ఎనర్జీ లేనిదే ఇల్లు కట్టరు. ఆపెట్టుబడి పదేళ్ళలో వచ్చేస్తుంది. ఇండియాలో డబ్బు సమస్య కాదు. టెక్నాలజీకూడా వుంది. అయినా ఇనిషియేటివ్ లేక ఈ రంగంలో మనం వెనకబడిపోతున్నాం అన్నారు. పర్యావరణానికి ప్రాధాన్యత నిచ్చే దేశాలలో సోలార్ ఎనర్జీ ముందడుగేస్తున్నదన్నారు.

తెలుగుభాష వినియోగం గురించి మాటాడుతూ అందరమూ తెలుగులో మాటాడాలనీ, అందరికీ తెలుగు పేర్లే పెట్టాలనీ, చెప్పి, తెలుగురానివాళ్ళని సభకి పిలవకండి అన్నారు.

**(సెప్టెంబరులో అయినది కిడాంబి రఘునాథ్ చివరి ఇండియా ప్రయాణం. నవంబరులో జరిగిన రాజాలక్ష్మి అవార్డుల ఫంక్షన్ గురించి దూసి ధర్మారావు గారు రాసినదిది:)**

## కనిపించని ఆ మిత్రుడు మరి కనిపించడా?

అందరూ కనిపిస్తున్నారు. ప్రతిసంవత్సరమూ అవార్డుల ఫంక్షన్‌కి వచ్చి అందరిలోనూ కల్లిసి ఆనందించే ఆమిత్రుడేడీ? రాజాగారి ఆప్తమిత్రుడే కాదు, ఈ స్నేహ బృందంలో అందరి మనసులను దోచుకొని పోయాడే ! ఒకప్పుడు అధ్యక్షుడిగా, మరోసారి వ్యాఖ్యాతగా, అప్పుడప్పుడు వక్తగా ఎప్పుడూ ఏదో ఒక పనిలో సహకరించే మిత్రుడే! గత నాలుగైదు సంవత్సరాలుగా రాజా-లక్ష్మీపురస్కారం పొందినవారు, అమెరికా సందర్శించడానికి రౌండ్ ట్రిప్‌టికెట్ అందించిన వదాన్య శేఖరుడే ! అయ్యో అమెరికాలో అఖండంగా 'తెలుగు జ్యోతులు' వెలిగించిన సంస్కృతీ భాస్కరుడే? ఆయనఏడీ? ఆకాశంలో సగం దూరం ప్రయాణం చెయ్యకుండానే అస్తమించాడా? ఆ తెలుగు సూర్యుడు డా. కిడాంబి రఘునాథ్, మనల్ని చీకటిలో వదలి వెళ్ళిపోయాడా? ఎంత అన్యాయం జరిగిపోయింది. విధి దురతిక్రమం. అతని స్ఫూర్తితో అటు అమెరికా ఇటు ఇండియాలలో తెలుగు సంస్కృతీ పరిక్షణ మరింతగా జరగాలి. అతని ఆశలు నిజం కావాలి. అందుకోసం అందరం ఆమూర్తిని తలుచుకుంటూ కర్తవ్యదీక్షతో ముందుకు సాగాలి. తెలుగుజ్యోతీ ! విజయోస్తు !

# రఘురాముడు లేడాయె

- డా. ఎన్. గోపి

డా. కిడాంబి రఘునాథ్ హఠాన్మరణం నన్ను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఒక పచ్చని చెట్టు ఉన్న పళంగా అగ్ని ప్రమాదానికి గురైనట్లుగా తోచింది. చిరకాలంగా అమెరికాలో స్థిరపడి, ఇండియా అమెరికాల మధ్య సాంస్కృతిక రాయబారిగా వ్యవహరించి, పత్రికానిర్వాహకుడిగా తెలుగు వెలుగై ప్రకాశించిన కిడాంబి మనకిక లేరు అని తెలిసిన రోజు రాత్రంతా నిద్రపట్టలేదు.

నారాయణరెడ్డి గారింట్లో కిడాంబితో మొదటి పరిచయం. తర్వాత నేను తెలుగు యూనివర్సిటీ వి.సిగా ఉన్నప్పుడు అంతర్జాతీయ తెలుగు సంస్థ సలహా సంఘ సభ్యుల్లో ఆయన ఉన్నారు. ఒకటి రెండు సమావేశాలకు కూడా హాజరయ్యారు. తర్వాత నేను రాసిన "Home for the aged" అన్న కవితను "తెలుగు జ్యోతి" లో ప్రచురించారు.

ఆయనతో అన్నిటి కన్న ముఖ్యమైన సన్నివేశం; న్యూయార్క్‌లో "వరల్డ్ ట్రేడ్ సెంటర్" పై దాడి జరిగినప్పుడు నేను కిడాంబి ఇంట్లోనే అతిథిగా ఉన్నాను. రెండు మూడు రోజుల్లో రఘునాథ్‌గారు వ్యవహరించిన తీరు ఆయన వ్యక్తిత్వానికి మచ్చుతునక.

న్యూయార్క్‌లో నేను దిగగానే డా. కిడాంబి గేటు దగ్గర చిరునవ్వుతో ఆలింగనం చేసుకున్నారు. న్యూజెర్సీ రాష్ట్రంలో నువర్క్ అనేది ఓ పెద్ద ఊరు. అక్కడి నుంచి జననీకృష్ణ అని ఓ డాక్టర్ గారింట్లో ఏర్పాటు చేసిన తెలుగు సమావేశానికి వెళ్ళాం. కూడా డా. శారదా పూర్ణశొంఠి ఉన్నారు. జననీకృష్ణ అక్కడి తెలుగు కళా సమితి (The Telugu Fine Arts Society) కి అధ్యక్షురాలు. - సమావేశానికి రాజారావు బందారు, భావరాజుమూర్తి, నిర్మల పరంజ్యోతి, మాధవి వేమూరి, అనంత సుధాకర్ ఉప్పల, వేణుగోపాలకృష్ణ ఓరుగంటి, మల్లాది బాలకృష్ణమూర్తి తదితరులు విచ్చేశారు. ఇంకా కలశపూడి శ్రీనివాసరావు, పరంజ్యోతి కొచ్చెర్లకోట, జనార్దన్ అల్లాడ తదితరులు హాజరయ్యారు. ఈ పూసలన్నింటిని కలిపిన దారం శ్రీ కిడాంబి.

1978 లో న్యూయార్క్ నుండి తెలుగు సాహితీ సాంస్కృతిక సంస్థద్వారా "తెలుగు వెలుగు" పత్రిక వెలువడేది. ఐదేళ్ళదాకా నడిచింది. 1984 నుంచి "తెలుగు జ్యోతి" పత్రిక ప్రారంభమైంది. రెండు పత్రికలకూ కిడాంబివారే సంపాదకులు. అననుకూల వాతావరణంలో ఒక పత్రికను ఇంత సుదీర్ఘ కాలం నడపడం కిడాంబి ప్రతిభకు తార్కాణం. ఇటువంటి వాటికి అతి తక్కువ సమయం దొరికే అమెరికాలాంటి దేశంలో నెలకు దాదాపు 40 గంటలు వెచ్చించవలసి ఉంటుందని కిడాంబివారు అనేవారు. ఈ విషయంలో వారి సతీమణి శ్రీమతి ప్రభ వారికి చేదోడుగా ఉండేది.


కిడాంబి ఇంట్లో ఉన్న రోజుల్లో ఓరోజు న్యూయార్క్‌లో మేమో టాక్సీ ఎక్కాం. టాక్సీవాడు "ఇండియన్సా" అంటూ సంభాషణకు దిగాడు. "అమెరికా వాళ్ళకు గర్వం ఎక్కువ" అన్నాడు. దాన్ని మేమంత సీరియస్‌గా తీసుకోలేదుగాని కిడాంబి చూడండి వాడెలా అన్నాడో వెధవ అని చాలాసార్లు గుర్తుచేసారు.

కిడాంబి గొప్ప మానవతామూర్తి. కష్టమొస్తే స్వపరభేదంలేదు. వరల్డ్ ట్రేడ్ సెంటర్ సంక్షోభం రోజుల్లో ఓ తెలిసినవారి పిల్లవాడి భార్య ట్రేడ్ సెంటర్ భవనంలోనే పనిచేస్తుంది. విప్రోకంపెని అనుకుంటాను. ఆమె పొద్దున్నే ఉద్యోగానికి వెళ్ళింది. ఏమయ్యిందో తెలియదు. కిడాంబీ నేను హుటాహుటిన 15 ని. ల దూరంలో ఉన్న అతనింటికి వెళ్ళాం. దంపతులిద్దరూ వారం రోజుల క్రితమే ఇండియా నుంచి వచ్చారు. అతను ఆమె డిపెండెంట్ వీసాపై వచ్చి ఉద్యోగాన్వేషణలో ఉన్నారు. భార్యా భర్త లిద్దరు హైదరాబాద్ వారే, అతని పేరు కుమార్ చూడగానే నన్న గుర్తుపట్టాడు. శివానందస్వామి శిష్యుల కుటుంబానికి చెందినవాడు. ఆ మధ్య సికిందరబాద్ టివోలీ గార్డెన్‌లో జరిగిన వారం రోజుల సంగీత సాంస్కృతికోత్సవాల్లో నా ఉపన్యాసం విన్నాడట! అక్కడి వాతావరణ దయనీయంగా ఉంది. నిస్తేజమైన మొహాలతో ఎక్కడెక్కడికో ఫోన్లు చేస్తున్నారు. అతడూ, అతని తోడుగా వచ్చిన మిత్రుడూ, కుమార్‌కి ఒక కొడుకు చిన్నవాడు, వాడికా విషాదం తెలియదు. కుమార్ భార్య దీపిక ఆఫీసు 97వ అంతస్తులో ఉంది. విమానం 86,87వ అంతస్తుల్ని ఢీకొట్టడం మేం చూశాం కుమార్ చూడలేదు. ఈ పరిస్థితికి కిడాంబి విలవిల్లాడి పోయాడు. బంధువు వచ్చేదాకా వుందాం. ఈలోపల కుమార్ కొడుకుని ప్రభగారికి అప్పజెప్పాం. మరో రెండు రోజులదాకా కిడాంబికి ఇదే మెరమెర. అప్పటి పరిస్థితుల్లో కిడాంబి న్యూయార్క్ నుంచి మమ్మల్ని షికాగో పంపడానికి చేసిన ప్రయత్నాలను కూడా నేను మరిచిపోలేను.

రోజు పొద్దుటి నుంచి ఒకటే వర్షం! అమెరికా ఈశాన్య ప్రాంతమంతా పడుతుంది. ఈశాన్యమంటే న్యూజెర్సీ, న్యూయార్క్, పెన్సిల్వేనియాలు ఉన్న ప్రాంతం. ఫ్లోరిడాలో అల్పపీడనం వల్ల ఈ వర్షం. ఫ్లోరిడా అంటే అట్లాంటిక్ సముద్ర ప్రదేశం. నాటి శోకవాతావరణానికి వర్షం సరిగ్గా సరిపోయింది. తుఫానుకు గ్యాబియల్ అని పేరు పెట్టారు. వాళ్ళు ఒక్కో తుఫానుకు ఒక్కోపేరు పెడతారు.

కిడాంబి అస్తమయం అనే అల్పపీడనం వల్ల ఏర్పడిన తుఫానుకు పేరులేదు. నేను ఇప్పుడా తుఫానులో తడుస్తున్నాను.

*****


A passion is forever
In dazzling diamonds and shimmering gold
Sona Jewelers creates designs that remain
With every woman as her most treasured fant
DIAMOND
GIA
GRADUATE
SONA
JEWELLERS
22 kt Gold
Diamond Center
16 Marconi Avenue, Iselin, NJ 08830
Ph: 732-283-4768
Fax: 732-283-7383
E-mail: sonj@aol.com

# కర్మయోగి - కిడాంబి రఘునాథ్

- గుత్తికొండ పద్మ, కిరణ్, రవీంద్రనాథ్

ఆప్త మిత్రుడు రఘునాథ్ అకాల అస్తమయం చేసారని తెలిసి అత్యంత ఆవేదన కలిగింది. మొదటి సారి పరిచయం నుండి అన్నీ గుర్తుకు వచ్చాయి.

కుమార్తె ఉష దాదాపు రెండు సంత్సరాల వయస్సు ఉన్నప్పుడు హోబోకెన్ లోని స్టీవెన్స్ ఇన్స్టిట్యూట్‌లో ఆయన విద్యాభ్యాసం చేస్తున్న సమయంలో రఘునాథ్, ప్రభ, ఉష పరిచయమయ్యారు. అప్పటినుంచి మేమిద్దరము అనేక సందర్భాలలో కలిసి పనిచేయడం జరిగింది.

అటువంటి మిత్రుడు రఘునాథ్ భౌతికంగా ఇంక లేడు అంటే ఎంత అన్యాయం జరిగింది అని మనస్తాపం కలిగింది. సనాతన ధర్మం ప్రకారం, ఇహలోకం నుంచి పరలోకయాత్రకు కారణం జీవులందరూ కారణజన్ములని, జీవనకాలంలో కొన్ని భాధ్యతలను నెరవేర్చవలసిన అవసరం ఉండటంవలన పుట్టడం జరుగుతుందని, భాధ్యతలను నెరవేర్చిన తదుపరి గతించి మోక్షానికి చేరడంగాని, పునర్జన్మలో మరికొన్ని భాధ్యతలను స్వీకరించడం గాని జరుగుతుందని ఆధ్యాత్మిక చింతనగల యోగ్యులు విశదీకరించారు.

రఘునాథ్ తన జీవన కాలంలో సాధించినవి అనేకం ఉన్నా, నేను ఇతరులకు తెలియని కొన్నింటిని మాత్రమే ప్రస్తావించి, ఇతర బంధుమిత్రుల అనుభవాలకు అనుబంధంగా పాలు పంచుకోవడం నా ధర్మంగా భావిస్తున్నాను. నన్ను ప్రత్యేకంగా రఘునాథ్ దాతృత్వాన్ని గూర్చి ప్రస్తావించమన్నారు మిత్రులు కలశపూడి శ్రీనివాసరావు గారు. ఈ విషయం చివరలో చెబుతాను.

1976లో వినాయకచవితి రోజున ప్రప్రథమ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనం జరుపుటకు నాంది పలికిన పిదప అక్టోబర్‌లో మొదటి కార్యవర్గ సమావేశాన్ని స్టీవెన్స్ ఇన్స్టిట్యూట్‌లో పెట్టమని రఘునాథ్ ప్రోత్సహించి, తను సాంస్కృతిక కార్యక్రమాల బాధ్యతను స్వీకరించి నా కన్వీనర్ బాధ్యతలను సహృదయంతో పంచుకున్నారు. 1977 మేలో ఆ సమ్మేళనం దిగ్విజయంగా జరిగిన విషయం ఆహూతులకు తెలుసు. 1977 చివరలో విడుదలైన సమ్మేళనపు నివేదికలో తన అనుభవాలను చిత్రీకరించి, భవిష్యత్తులో సాంస్కృతిక కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నడచుటకు కావలసిన సూచనలను అందించారు, రఘునాథ్ ఆయన ఇచ్చిన సూచనలను పాటించక పోవడమే 26 సంవత్సరాల తరువాత కూడ మన సంఘాలు ఎదుర్కొంటున్న కష్టాలకు కారణం.

తదుపరి, 1980 లో ప్రప్రథమ ఉత్తర అమెరికా భారతీయుల సమ్మేళనానికి నేను కన్వీనరుగా ఉన్నపుడు, మొదట రఘునాథ్ నే కొన్ని బాధ్యతలను తీసుకోవలసినదిగా కోరడం నాకు ఆయన కార్యదీక్షలో ఉన్న నమ్మకమే కారణం.

తెలుగు వెలుగు, తానా పత్రిక, తెలుగు జ్యోతిలకు సంపాదకీయం స్వీకరించినపుడు ప్రతి నెలా తెలుగులో వ్రాసియివ్వమని కథలు, కథానికలు పద్యాలు, గేయాలు, వ్యాసాలు నాకిచ్చేవారు, గడువును నొక్కివక్కాణించుతూ.

ఇప్పుడు ఆయన దాతృత్వాన్ని గూర్చి తెలియపరుస్తాను. దాతృత్వం మూడు విధాలుగ వెల్లబుకుతుంది: (1) కార్యాచరణకు కావలసిన కాలవ్యయం చేయగలగడం; (2) మేధాశక్తితో సంఘ సత్ప్రవర్తనను ఇనుమడింప చేయగలగడం; (3) ఆర్థిక సంపత్తును దురదృష్ట ప్రజల ప్రయోజనార్థం సద్వినియోగం చేయగలగడం; ఈ మూడు పద్ధతులను ఆచరించిన ఆపద్బంధువు రఘునాథ్.

ప్రప్రథమంగా, గత ముప్పై సంవత్సరాలలోను కార్యదీక్షకు, ఆచరణకు అమెరికాలోను, భారతదేశంలోను ఆయన వ్యత్యించిన సమయం బహుకొద్దిమంది మాత్రమే సాధించగలిగారనడంలో అతిశయోక్తిలేదు. మన తెలుగు సంఘాలకు, లలిత కళల నిర్వహణకు, సారస్వత పత్రికా ప్రచురణకు నిరంతరము ఆయన చేసిన కృషి దీనికి తార్కాణం..

మన సంఘాలు అనాలోచితంగా తప్పుడు మార్గం పడుతున్నాయని అనుమానించిన తక్షణమే తను ప్రత్యక్షంగా విమర్శించి, సన్మార్గసూచనలను ఇవ్వడం మనందరకూ తెలిసిన విషయమే.

తను ఆర్థికంగా యెన్నో యిబ్బందులు పడిన సమయంలో కూడ తనకు ఉన్నదానిలో కొంత దురదృష్ట ప్రజల ప్రయోజనార్థం పాలు పంచుకోవడం అన్నింటికంటే యోగ్యతగల దాతృత్వం. ఆధ్యాత్మిక చింతన సదా కల రఘునాథ్ అమెరికాలో చాలా దేవాలయాల నిర్మాణానికి తోడ్పడ్డారు. బాలమురళీకృష్ణ, చినసత్యం ఫౌండేషన్లకు, మ్యూజిక్ కళాశాలల అభివృద్ధికి తోడ్పడ్డారు. గత పది సంవత్సరాలలోను వేగేశ్న సేవాసంస్థ (హైదరబాద్) వికలాంగులకు చేస్తున్నసేవలో ముఖ్య భాగస్వామిగా అవతరించి వికలాంగులు నిష్ప్రయోజకులు కారని, సంఘానికి గౌరవనీయులైన భావి పౌరులని నిరూపించి తన సేవాధర్మాన్ని ద్విగుణీకృతం చేసుకున్నారు.

ఇటువంటి సహృదయుడు, సత్కార్యసాధనాపరుడు, కర్మయోగి రఘునాథ్ మన మనస్సులలో చిరంజీవి. తన ఆత్మకు శాంతి కలుగుగాక అని ప్రార్థిస్తూ, ప్రభ, ఉష, శ్యామ్, శ్రీనాథ్‌లకు హృదయపూర్వక సంతాపాన్ని తెలియపరుస్తున్నాము..

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 15 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified pediatrician and Associate professor Of Pediatrics at UMDNJ, Chief of Pediatrics at MRMC**

Actively teaching medical, PA students and Pediatric residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents as well as advice on location

*Dedicated & Experienced Associates*

**Dr. LOVELY MATHEW,**
**Dr. SONIA VASHI,**
**Dr. VIJAYA NIMMA,**
**Dr. SHARADA GOUDA**

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD: | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |
| SOMERSET: | SOMERSET MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care insurance Plans*
*Two Fully Modernized offices with State Of Art Diagnostic Equipment and Computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick NJ 08816
(732) 390-7552

*Monday - Saturday (Day and evening Hours).*
*Sunday: 9 AM - 12 Noon (Piscataway Office Only)*
*Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages.*



''సర్వేంద్రియాణాం నయనం ప్రధానం''

## BAYSHORE OPHTHALMOLOGY

**SUREKHA COLLUR, MD, FRCS**
Board certified ophthalmologist
**Fellowship trained in Glaucoma**

- Comprehensive eye exams
- Cataract surgery; small incision, no stitch surgery
- Glaucoma surgery
- Laser surgery
- Eyelid surgery
- Diabetic eye exams
- Contact lenses and
- Onsite optical shop

Most insurance plans accepted

Evening hours and Saturdays available

<u>Appointments available at two locations:</u>

721 North Beers Street
Holmdel, NJ 07733
**(732) 264-6464**

620 Shrewsbury Ave
Tinton Falls, NJ 07701
**(732) 842-2288**

**Pediatric and Adolescent Care Associates**

## Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

On site lactation nurse consultant services offered by

**Patricia Ellis, RN, MA, IBCLC**

Bridgewater Office Complex
676 Route 202-206 North, Building 2, Bridgewater, New Jersey
(Located 1.5 miles south of Sri Venkateswara (Balaji) Temple)

**Call for daytime, evening, or weekend appointments (908) 927-1155**

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation, Most insurance plans accepted

**Attending Pediatrician at:**
Robert Wood Johnson University Hospital – New Brunswick, NJ
St. Peter's Medical Center – New Brunswick, NJ
JFK Medical Center – Edison, NJ
Somerset Medical Center – Somerville, NJ
Muhlenberg Regional Medical Center – Plainfield, NJ



# BRENTWOOD MORTGAGE COMPANY

ROOSEVELT PLAZA, 2 W NORTHFIELD ROAD, SUITE 204B, LIVINGSTON, NJ 07039

PHONE: (973) 597 0909 Email:brentwoodmtg@att.net FAX (973) 597 0880

**Contact: RANJIT BAROT**

**TAKE ADVANTAGE OF THE LOWEST RATES IN THE LAST 25 YEARS**

NO POINTS-COMPETITIVE RATES FROM NATION'S TOP LENDERS

- PURCHASE & REFINANCE
- 1-4 FAMILY, 2ND & INVESTMENT HOMES, CO-OPS, CONDOS
- REFINANCE WITH or WITHOUT CASH OUT (extra cash in your hands)
- CONSOLIDATE DEBT AT FIXED LOW RATES
- NO INCOME / NO ASSET PLANS
- JUMBO & SUPER JUMBO LOANS
- WE HAVE LIBOR PROGRAM (LOW FLUCTUATING ADJUSTABLE RATE PROGRAM BASED ON LONDON INDEX)

NJ Dept of Banking Licensed Mortgage Broker
MEMBER OF LIVINGSTON AREA CHAMBER OF COMMERCE

# పుష్పాంజలి

- శ్యామల దేవి దశిక, New Brunswick, NJ

ఎప్పుడు కనిపించినా నవ్వుతూ పలకరించి, ఉత్సాహంగా మాట్లాడే కిడాంబి రఘునాథ్ గారు ఇక లేరంటె నమ్మశక్యం కావడం లేదు. జ్యోతి పత్రిక రాగానే మొట్టమొదటిగా చేసే పని రఘునాథ్ గారి ఎడిటోరియల్ చదవడం. గత పాతికేళ్ళుగా మన కమ్యూనిటీలో ఎలాంటి మార్పులు వచ్చాయి, వస్తున్నాయి అనేది - ఆయన ఎడిటోరియల్ ద్వారా చెప్పవచ్చు. తరుచు ఇండియా ప్రయాణం చేసే ఆయన ఇక్కడే కాకుండా మన దేశంలో, ముఖ్యంగా, మన రాష్ట్రంలో వస్తున్న మార్పుల గురించి కూడా మనకు జ్యోతి ద్వారా అందచేసేవారు.

మన భాషా, సంస్కృతి, సాంప్రదాయము మనం ఎక్కడ వున్నా మరిచిపోకూడదు అన్నదే ఆయన సిద్ధాంతం. వీటన్నిటినీ మనం (పెద్దవాళ్ళమే) మాత్రమే ఆచరించినంతమాత్రాన సరిపోదని, వీటిని జాగ్రత్తగా మన ముందు తరాలవారికి అందించవలసిన భాద్యత కూడా మనమీద వున్నదని, ఆయన ఎడిటర్‌గ మనకు తరచు గుర్తు చేస్తుండేవారు. ఈ భాద్యతని మనం సక్రమంగా నిర్వర్తించాలంటే, దానికి కృషి, పట్టుదలతోపాటు ఓర్పు కూడా ఎంతో అవసరమని చెప్పుండేవారు.

"ఇంటగెలచి రచ్చగెలవమన్నారు" మన పెద్దలు. సంస్కృతి, సాంప్రదాయం, భాషా, నడవడిక మన సమాజానికి ఎంతో ముఖ్యమని నొక్కి వక్కాణించే రఘునాథ్ గారు వట్టి మాటలమూట కాదు, చేతల మనిషి అనటానికి సాహిత్య, సంగీత, నాట్యాలకు ప్రతిబింబమైన వారి కుటుంబమే తార్కాణం. ముఖ్యంగా వారి అమ్మాయి ఉష మన యువతరానికి చక్కటి ఉదాహరణ. సంఘంలోని మంచిచెడులను, మార్పులను, తేడాలను ఎటువంటి సంకోచము లేకుండా నిర్భయంగా, నిబ్బరంగా చెప్పగలవారు రఘునాథ్ గారు. అంతేకాదు ఆయన ఆశావాది కూడా. అందుకే కాలంలో వస్తున్న మార్పుల ప్రవాహానికి తట్టుకోలేక తలవంచుచున్న తెలుగు సమాజాన్ని తమ ఎడిటోరియల్ ద్వారా ఉత్సాహపరుస్తూ, ఓదారుస్తూ, సమస్యలకు పరిష్కారం సూచిస్తూ ముందుకు నడిపించేవారు.

జూలై 13న బ్రిడ్జివాటర్ ఆలయప్రాంగణంలో చివరిసారిగా (అప్పుడు తెలియలేదు) కలిసినప్పుడు, "మనం ఈ భూమి మీద ఎన్ని రోజులు వుంటామో చెప్పలేము. వున్నన్ని రోజులు మంచిపనులు చేయడానికి ప్రయత్నించడమే మన పని. ఎందుకంటే మనం వెళ్ళిపోయినతరువాత మిగిలేవి అవే" అంటూ ఆయన చెప్పిన మాటలు నేను ఎప్పుడూ మరిచిపోను. వ్యక్తిగా, స్నేహితుడిగా, తెలుగు భాషా, కళల అభిమానిగా తెలుగు సమాజానికి, సంఘానికి రఘునాథ్ గారు చేసిన సేవ, అందించిన సంపద అమూల్యమైనది.

కిడాంబి రఘునాథ్ గారు లేని లోటు ఒక్క వారి కుటుంబానికే కాదు, మన కమ్యూనిటీకి కూడా తీరని లోటు అన్న మావారు రామకృష్ణ మాటలు అక్షరాలా నిజం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సమర్పిస్తున్న చిన్న పుష్పాంజలి.

---

# మన రఘునాథ్

- అల్లాడ జనార్ధన్

సీ. అమెరికాలో ప్రవాసాంధ్రులందరికి నీ
వెనలేని సేవలందిచినావు
సంగీత సాహిత్య రంగాల తానాను
ఎంతో చక్కగ నిర్వహించినావు
తెలుగు వారల దివ్యతేజంబు నేల న
ల్గడల వెల్గించిన ఘనుడవీవు
మన తెల్గు సంస్కృతీ ఘనసాంప్రదాయాల
వివరించితివి జగద్విదితముగను

తే.గీ. నిరుపమానంబుగా నీవు నిర్వహించి
నట్టి కార్యక్రమాలలో దిట్టలైన
వారినెందరినో తగ గార వించి
ధన్యతను గాంచినావు కిదాంబి నీవు

మిత్రులారా,

కం. మన తానా ఘనసారథి
మన సచివుడు మన సఖుండు మన చిలికాడున్
మన తెలుగు జ్యోతి ఎడిటర్
మన రఘునాథుండు మనకు మరిలేడు గదా.

అని నిర్వేదంతో నిరుత్సాహపడుట కంటే,

తే.గీ. తాను చూపించినట్టి దర్శపథం
ననుసరించుచు తెలుగు కార్యక్రమాల
పూని కొనసాగజేసితిమేని వాని
కాత్మశాంతిని కలిగించుననుట నిజము.

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call

**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

---

Millennium Info Tech

# Millennium Info Tech

**TEL: (609)-750 7120 FAX: (609)-750 1114 http://www.mitiweb.com**

**55 Princeton Hightstown Road, suite 201,Princeton Junction NJ-08550**
**(Easily accessible from Princeton Junction Train Station and Bus station.)**

## GET THE SKILLS NOW FOR A BETTER CAREER TOMORROW

**JOBS JOBS JOBS JOBS JOBS JOBS JOBS**

**Attend the Open house on this Saturday from 10AM to 12 PM.**

**We offer training in:**

Linux/UNIX/SOLARIS Admin.
Microsoft Technologies including .NET.
Oracle DBA.
Data Warehousing.
PeopleSoft.
Networking and other
HOT technologies.
**Classes are forming now and are closing fast. Call us immediately at (609)-750 7120.**

**We are accepting resumes for following positions:**

People Soft CRM developers.
Oracle DBAs.
Cisco Network Engineers.
SIEBEL Developers.
Data warehousing and ETL Developers.
VB/ASP/.NET Web developers with Microsoft Certification.

**Send your resumes to Jobs@mitiweb.com**

With our excellent Fortune 500 company client resources, we provide placement assistance to qualified candidates. We pay top-notch salaries, and we also provide H1-B sponsorship & Green Card processing assistance.

# "శ్రీ కిడాంబి లేడా?"

- రాధికా శాస్త్రి, Upper Maciungie, PA

ఆ రోజు దీపావళి పండుగ. మిత్రులొకరినుండి ఫోను వచ్చింది. అంత ఉదయాన్నే ఎవరు చేసి ఉంటారనుకుంటూ రిసీవరు తీసుకున్నాను - దీపావళి శుభాకాంక్షలు చెపుతూ పలకరించుకోవడం మామూలే మనకు. కుశల ప్రశ్నలు జరిగాయి. కాని వారి గొంతులో ఏదో అపశృతిలా అనిపించింది. వినకూడని వార్త వినవలసివచ్చిందా రోజు. శ్రీ కిడాంబి రఘునాథ్‌గారు అకస్మాత్తుగా మనందరినీ కన్నీటిసాగరంలో ముంచి వెళ్ళి పోయారు. కొద్దిసేపు నా మనస్సు స్థబ్దుగా అయిపోయింది .

ఈ వార్త సత్యమేననీ వారిక మన మధ్య ఉండరనీ అనుకోవడానికి హితవులేక అంతర్యుద్ధం జరుగుతోంది నాలో. Funeral Homeకు మిత్రులందరితోపాటు మేము కూడ వెళ్ళాం. ప్రశాంతంగా నిద్రిస్తున్నట్లు ఉన్న వారి భౌతిక దేహాన్ని చూశాక, ఈ విషాద వార్త కలకాదు యదార్థమే అని నాకు నేను నచ్చచెప్పు కోవలసి వచ్చింది..

అయినా అంత హఠాత్తుగా అకాల మరణం ఎలా సంభవించింది? ఎందుకు జరిగింది? జీవితంలో అన్ని బాధ్యతలు తీరి, సుఖంగా పిల్లలు, మనుమలతో శేష జీవితం గడపవలసిన సమయం ఇది. వారి జీవితంలో దానికనుకూలంగా ఏర్పాట్లు కూడ చేసుకున్నారు. ముమ్మందు చెయ్యవలసిన ఎన్నో సాంఘిక ప్రణాళికలు, ఆశయాలు, వాటి నిర్వహణ గురించి ఆలోచనలు జరుపుతున్నారు - ఇతర సభ్యులతో సంప్రదింపులు జరుగుతున్నాయి - వాటి ఆచరణ విషయమై. కాని .... దైవం అనుకూలించలేదు. తానొకటి తలిస్తే దైవం వేరొకటి తలచింది. అందరినీ, అన్నిటినీ అర్థాంతరంగా వదలి దైవసన్నిధి చేరుకున్నారు. నాలో ప్రశ్నలు ప్రశ్నలుగానే మిగిలి పోయాయి. దీనినే విధి, దైవం, విష్ణుమాయ, లీల, అని ఏ పేరు తో అనుకున్నా, పర్యవసానం మాత్రం ఒకటే. పుట్టిన ప్రతి జీవి గిట్టక తప్పదు. "జాతస్య మరణం ధృవం" అంటారు పెద్దలు. పుట్టిన ప్రతి వ్యక్తి తనతో పూర్వజన్మ కర్మ ఫలాన్ని (సంచిత కర్మ) తెచ్చుకుంటారు. మనం ఇహలోకంలో అనుభవించే సుఖదుఃఖాలు మన పూర్వ జన్మకర్మల ఫలితమని శాస్త్ర సిద్ధాంతం. అలానే ఈ జన్మలో చేసే మన పనులు, తర్వాతకాలంలో ఉత్తమ జన్మలకు, తద్వారా మోక్ష ప్రాప్తికి కారణభూతమౌతాయంటారు శాస్త్రకారులు.

ఈ కర్మ సిద్ధాంతం దృష్ట్యా చూచినా శ్రీరఘునాథ్ గారి జీవితంలో ఒక అర్థం, పరమార్థం, గోచరిస్తుంది.. వారు సంఘసేవ - తద్వారా మానవసేవ, అకుంఠిత దీక్షతో, పట్టుదలతో అమెరికాలో తెలుగు వారి అభిరుచులకు, ఆశయాలకు, ప్రతీకగానిల్చి, గత రెండు దశాబ్దాలుగా కృషి చేశారు. నిర్విరామంగా. మానవసేవే మాధవసేవ అని త్రికరణ శుద్ధిగా నమ్మి, నిస్వార్థంగా తాను నమ్మిన ఆశయాలకు ఒక రూపకల్పన చేసి, తెలుగు సంఘ సభ్యుల సహకారంతో, ప్రోత్సాహంతో ముందుకు నడిచారీయన. దేనికీ వెనుకంజ వెయ్యలేదు. ఈ నాడు దేశవిదేశాలలో అమెరికా తెలుగులకు ఒక గుర్తింపు, పేరు ప్రఖ్యాతులు వచ్చాయంటే అది కిడాంబిగారు చేసిన నిర్విరామ కృషి ఫలితమే అని చెప్పక తప్పదు. మాధవసేవ అంటూ కొద్దో గొప్పో అందరం చేస్తున్నా మనుకుంటాం. భగవంతుని యందు భయంవల్లో, భక్తివల్లో, వీలైనపుడు దేవాలయానికి వెళ్ళి దైవదర్శనం చేస్తూంటాం. కాని వీలుపడని సందర్భాలలో కూడ, రఘునాథ్‌గారి వంటి సంఘసేవకులు, ఆయా కార్యకలాపాల విషయమై ఎన్నో గంటలు, రోజులు, నెలలూ కూడ గడుపు తారనడంలో అతిశయోక్తి ఎంతమాత్రం ఉండదు.

అవి తెలుగు కళాసమితి (TFAS) క్రొత్తగా రూపు దిద్దుకుంటున్న రోజులు. Tri State Area లో అనేక తెలుగు ప్రజలు, అలాగే అనేక అభిప్రాయభేదాలు కూడ ఉండేవి. అటువంటి సందర్భంలో New Jerseyలో తెలుగు కళాసమితి అనే తెలుగు సంఘాన్ని స్థాపించి, అందరినీ దాని వెనుక ఏకగ్రీవంగా నడిపించి, తాను నాయకుడై, న్యూజెర్సీ తెలుగులకు వారి సంఘానికి ఒక స్ఫూర్తిని, దీప్తిని, కీర్తిని సృష్టించి తెలుగు వెలుగులను తారా పథంలో ప్రపంచపటంలో ముమ్మందు నిలబెట్టారు శ్రీ రఘునాథ్‌గారు.

రఘునాథ్‌గారి మరొక ఘనకార్యం -వారి పోషణలో, సంపాద కత్వంలో, సృజనాత్మకంగా పెరిగి, ప్రౌఢగా అంద చందాలతో అలరారుతున్న మన "తెలుగుజ్యోతి" - వారి మానస పుత్రిక.

ప్రస్తుతంలోలా, ఆనాడు తెలుగు Software లేదు Type చెయ్యడానికి కంప్యూటరులు లేవు రచనలు చేతి వ్రాతలో వ్రాసి పంపితే, రఘునాథ్ గారు స్వయంగా తమ దస్తూరితో ముచ్చటగా వ్రాస్తే, వాటి కాపీ ప్రతులు "తెలుగు జ్యోతి"గా వెలువడేవి. అలా వ్రాసి ప్రచురించడానికి ఎంతనేర్పు, ఓర్పు ఉండాలి మరి!

ఒక సారి Morristown Telugu Schoolలో ఒక చిన్న సాహిత్య సమావేశం జరిగింది. ఇది చాలా ఏండ్ల క్రిందటి మాట. అమెరికాకు ఏ గొప్ప లేక పిల్ల కవి లేక గాయకుడు వచ్చినా, ఆ ఆ తెలుగు సంఘాల కార్యవర్గం వారు, న్యూజెర్సీ కిడాంబి రఘునాథ్‌గారిని పిలిచి program ఏర్పాటు చేయమని అడగడం పరిపాటే. అమెరికా వచ్చే ప్రతి తెలుగు కళాభారతికీ, కిడాంబిగారు

వేసే ఆమోదముద్ర కెనడీ ఎయిర్ పోర్టులో entry ముద్ర వంటిది. వారి మెప్పు పొంది స్వదేశం తిరిగి వెడితే అక్కడ పత్రికలో వేయించుకోవచ్చు - న్యూజెర్సీలో ఘనంగా సన్మానం జరిగిందని. ఈదేశం వచ్చేతెలుగులకు కొందరికి సన్మానం జరుగుతుంది - వారిలో ఆ సత్తా ఉంటుంది కాబట్టి. మరికొందరు అడిగి మరీ సమావేశాలు సన్మానాలు జరిపించుకుంటారు. పై ఉదహరించిన సాహిత్య సమావేశానంతరం ఒక అమ్మాయి నాట్యం చేస్తోంది. ఆ పాట మొదట తెలుగులో నడిచి మధ్యలో తమిళ భాషలో కి వెళ్ళింది. నేను హాలు వెనకగా నిలబడి చూస్తున్నాను. ఇంతలో రఘునాథ్‌గారు అక్కడకు వచ్చారు. "పాట ఏ భాషలో ఉందో అర్థం గావడం లేదండీ" అన్నాను నవ్వుతూ. "భామాకలాపం" అరవగాయని ఒకసారి ఎలా పాడిందో చెప్పి తెగనవ్వించారు. "భామనే సత్యభామనే" అంటూ రంగప్రవేశం చేస్తుంది సత్యభామ. ఆవిడకు సహజంగా అహంకారం ఎక్కువకదా. అన్నిటిలో తనే శ్రేష్ఠురాలనని చెప్పుకుంటూ నాట్యం, దానికనుగుణంగా గానం, సాగుతోంది. "బంతినే పూబంతినే" అనే చరణం గురించి చెబుతూ "తమిళులకు సంగీత జ్ఞానమేగాని సాహిత్యజ్ఞానం తక్కువండీ." "బంతినే" అనే పదానికి బదులు "పందినే" పాడిందని వారు అంటే అప్పుడు నవ్వుకున్నా ఆశ్చర్యపడను. ఇప్పుడు. నాకొక అతి సన్నిహితురాలు, స్నేహశీలి అయిన ఒక తమిళవనితతో స్నేహం ఏర్పడింది. గత రెండు సంవత్సరాలుగా మేమిద్దరము ఆర్షవిద్యాగురుకుల ఆశ్రమానికి సంస్కృత పాఠానికి వెడుతూంటాం. పాపం తమిళులకు అక్షర లోపం చాలా ఉంది వారి భాషలో. నా స్నేహితురాలు 'త`కి`ద', 'ద`కి`త' అక్షరం, 'ప`కి`బ', అలానే 'బ`కి`ప' - ఇలా పలికి సంస్కృత భాషను ఖూనీ చేస్తుంది. అందువలన "బంతి" ని "పంది"గా పలికి పాడారంటే వింతేమీలేదు.

ఒక సారి రఘునాథ్ గారు మాటల సందర్భంలో 'రాధిక గారూ, మాహాఅంటే అర్థమేమిటండీ' అన్నారు. నాకు తెలిచిన విధంగా చెప్పాను - గొప్ప great అనే అర్థం అని. "ఇంకేదైనా ఉందా?" అన్నారు. నాకు తోచిన అర్థమదేనని చెప్పాను అప్పట్లో. ఇప్పుడిలా అని పిస్తోంది ఆరోజు ఆవిషయం గుర్తుకు వచ్చి. "రఘునాథ్ గారూ, 'మహ' అనే పదం తెలుగులో వాడుక లో ఉన్న పదమేగాని (అనేక ఇతర 'తెలుగు' శబ్దాల వలె) దాని ధాతువు 'మహత్' అనే సంస్కృత పదమైయుంటుంది. (మహాన్ మహాన్తౌ మహాన్తః - ప్రధమా విభక్తి, పుంలింగం) మహాత్ముడు అన్న పదంలో 'మహాన్' శబ్దం గొప్ప, ఉత్తమ అనే అర్థంతో 'great soul' అని అర్థం చెప్పుకుంటాం. మహత్వం కలవారిని మహాత్ములుగా సంబోధిస్తాం. దుస్సాధ్యమైన పనులు చేసి గణుతి కెక్కిన వారికి కూడ ఈ 'మహాన్' శబ్ద విశేషణం వర్తిస్తుంది. మీరు ఆ కోవకు చెందిన (మహాన్) గొప్ప వ్యక్తిత్వం కలవారండీ" అని చెప్పాలని పిస్తోంది.

కాని కిడాంబి రఘునాథ్‌గారు మన ఎదుట ఇక ఉండరు. ఒక వ్యక్తి " ఎంతకాలం జీవించాడనేకంటే ఎటువంటి (Quality Life) జీవితం గడిపాడని" ఆలోచిస్తే, కిడాంబిగారు భగవంతుడిచ్చిన ఆయుర్దాయాన్ని పూర్తిగా అనుభవించి కీర్తి సంపాదించుకుని, అమెరికా తెలుగువారికి Legacyగా ఎంతో ఇచ్చి వెళ్ళిపోయారు. "తెలుగు జ్యోతి" పేరెత్తితే కిడాంబి రఘునాథ్‌గారేనా అని అడిగిన వారెందరో ఉన్నారు. తెలుగు జ్యోతికి వారికి అంతటి అవినాభావ సంబంధం ఉంది. నా రచనలు ఎప్పుడూ రఘునాథ్ గారికి పంపడం అలవాటు. వారు అప్పుడప్పుడు పిలిచి ప్రశంసాపూర్వకంగా, వేరొకప్పుడు, ఇతి వృత్తంలో తలెత్తిన సమస్యలకు పరిష్కారం చూపించలేదనీ అనేవారు. 'సమస్యలు అందరివీ ఒకలాటివైనా వాటి పరిష్కార మార్గాలు భిన్నంగా ఉండవచ్చు. సూచనగా చెప్పి వదిలెయ్యడమే గాని, నిక్కచ్చిగా చెప్పడం వీలయే విషయం కాదండీ' అని నేనన్నప్పుడు, వారికంతగా అంగీకారం అయినట్లు తోచదు నాకు. "there is a lot of grey area between white and black" అనే సూత్రం ఆయన వద్ద పనిచెయ్యదేమో. He may agree or disagree with his views but he would leave a definite impression on us when we leave.

రఘునాథ్ గారు నిరాడంబర జీవి. Simple living, high thinking అనే motto వారిది. వారి సతీమణి శ్రీమతి ప్రభగారు తొణకని నిండుకుండ. వారి ఆశయాలకు, కార్యకలాపాలకు, తన పూర్తి సహకారాన్నిచ్చి, తోడ్పడేవారు. కిడాంబి దంపతు లిద్దరూ, కలిసినప్పుడల్లా ఎంతో ఆప్యాయంగా మాట్లాడేవారు. వారి కుమార్తె చి.సౌ. ఉషను, తమ ఆశయాలకు, ఆదర్శాలకు అనుగుణంగా, ఆమెకు సంగీత, నాట్యకళలలో ప్రవేశం మాత్రమే కాకుండా, ప్రావీణ్యతను కూడ ఉండేటట్లు, తీర్చి దిద్దుకున్నారు. రఘునాథ్‌గారి మరొక పుత్రిక "తెలుగు జ్యోతి". వారు నాటిన బీజం చిన్న మొక్కనుండి గొప్ప (మహా)వృక్షంగా, ఫలపుష్ప భరితమై, ప్రపంచమంతటా కీర్తి వెలుగులు వెదజల్లుతోంది. తెలుగు జ్యోతికి వెలుగు శ్రీ కిడాంబి.
ఆ కాంతి అస్తమించిందీనాడు

"అయినా పోయిందేమీలేదు,
తెలుగు జ్యోతి పునాది కడుగొప్పది,
అది ప్రజ్వలించే నిరంతర జ్యోతి -
పదికాలాల పాటు వెలుగుతూంటుంది"
అంటూ దీవిస్తాడొకడు దివినుండి,
తెలుగు తల్లి ముద్దు బిడ్డ,
"తెలుగు జ్యోతి" కి ఆదర్శజనకుడు,
శ్రీ కిడాంబి రఘునాథనే 'మహాన్' వ్యక్తి.

# నాకు పరిచయమైన కిడాంబి రఘునాథ్

పెమ్మరాజు వేణుగోపాలరావు
అట్లాంటా, జార్జియా

అది 1989. హ్యూస్టన్‌లో తానా సభలు జరుగుతున్న సమయం. అట్లాంటా నుంచి వచ్చిన మా బృందం గిరిజాకళ్యాణం నృత్యనాటిక ప్రదర్శించిన రోజు. ప్రోగ్రాము బాగా జరిగిందని అందరం సంతోషంతో ఉన్నాం. పాత్రధారులు ఒకరినొకరు అభినందన చేసుకుంటున్నారు స్టేజివెనకాల. ఆడియన్సులోంచి కొందరు హడావిడిగా వస్తూపోతున్నారు యాక్టర్సుని కంగ్రాటులేట్ చెయ్యటానికి. నాటకసామగ్రి – కాష్ట్యూములు, ప్రాప్స్ వగైరా– అన్ని సర్దుకుంటూ, తర్వాత కార్యక్రమానికి అడ్డు రాకుండా, ఇటూ అటూ తిరుగు తున్నాను స్టేజివెనకాల. స్టేజి ఎంటన్సులో ఒక కుర్చీలో కూర్చుని తమాషా అంతా చూస్తున్నారు ఒకాయన. ఎవరీయన, ఇలా కూర్చున్నారు ఒంటరిగా ఇంత హడావిడిలో అని ఒక క్షణం ఆలోచించి ఆయన్ని సమీపించాను.

ఆయన వెంటనే లేచి 'నమస్కారమండీ. మీతో రెండు నిమిషాలు మాట్లాడాలని వెయిట్ చేస్తున్నాను. మీరు చాలా బిజీగా ఉన్నారు గదా అని ఇక్కడ కూర్చున్నాను మళ్లీ దొరకరేమోనని.''

ఇది వరకు పరిచయంలేని వ్యక్తి , కాని స్నేహపూర్వకంగా మర్యాదగా పలకరిస్తున్నారు, 'ఎవరు మీరు?' అని నోటి దాకా వచ్చిన మాట మానేసి, ''చెప్పండి ఏమిటి విశేషం? అన్నాను. ''నా పేరు కిడాంబి రఘునాథ్, న్యూజెర్సీ తెలుగు కళా సమితి వారి తెలుగు జ్యోతికి ఎడిటరుని'' అని తనని పరిచయం చేసుకున్నారు. కిడాంబి రఘునాథ్ గారి గురించి తెలుసును నాకు. అది వరకు ఫోనులో పరిచయమే కాని ముఖపరిచయం లేదు. ఇదే మొదటిసారి చూడడం. అదే మా ఇద్దరి స్నేహబాంధవ్యానికి పునాది పడిన ప్రథమ ఘట్టం అనుకోవచ్చు.

ఆనాటి స్టేజి వెనకాల సంభాషణ అంతా తెలుగుజ్యోతి గురించే. ప్రతి సంచికలో కాకపోయినా వీలయినంతవరకూ నేను రచనలు తెలుగుజ్యోతికి పంపిస్తానని వాగ్దానం చేశాను.

అంతకుపూర్వం నాలుగునెలల క్రితం నుచే మాకు తెలుగుజ్యోతి రిగ్యులరుగా వస్తోంది. చాలవరకు చేతితో వ్రాసిన పత్రిక. ఆంధ్రదేశంలో వెలువడుతున్న పత్రికలనుంచి జిరాక్సు చేసిన రచనలు కొన్నికూడా ఉంటున్నాయి. హ్యూస్టనునుంచి తిరిగి అట్లాంటా వచ్చాక ఒక రోజున నేను అది వరకు వ్రాసిన '' శ్రీ వెంకటేశ్వరుని పశ్చిమదేశ యాత్ర'' అనే కవిత ఒకటి ఒక పేజీకి సరిపడ చేత్తో వ్రాసి పోష్టు చేశాను. అది అందిన వెంటనే ఆయన ఫోనులో కేకేసి ''చాలా బాగుంది ఇది వచ్చేసెప్టెంబరు ఇష్యూలో వేస్తాను'' అని , ''మీరు ప్రతినెలా ఒక రచన తప్పకుండా పంపించాలి, ఏమయినా సరే '' అంటూ బలవంతపెడుతూ సంభాషణ సాగించారు. వెంటనే నేను మర్యాదగా చెప్పాను, '' నేను ప్రతి నెలా వ్రాయగలిగేటంత సమయంగాని నమ్మకం గాని నాకు లేదండి. కాని ప్రస్తుతానికి నా 'కాస్మిక్ కవిత' లో వచ్చిన కవితలు మీకు కావలిసినవి ఎన్నుకుని వేసు కోండి'' అన్నాను.

''అహ అల్లాకాదు. మీరు కొత్తవి పూనుకుని వ్రాయాలి తెలుగుజ్యోతి కోసం'' అన్నారు. ఆ సంభాషణలోనే ఆయనకి తను చేస్తున్న పనిలో ఉన్న పట్టుదల, ఉత్సాహాలు నాకు కనిపించాయి. నా అభిప్రాయాలకి, ఆశయాలకి అనుగుణంగా ఈ వ్యక్తి చేస్తున్న కృషికి సాధ్యమయినంతవరకూ అండగా నిలబడి సమర్థతతో సహకరించాలి అని మనస్సులో అనుకున్నాను. అలా అని తొందరపడి ఆయనకి వెంటనే మాట ఇవ్వలేదు. చూస్తానన్నాను.

ప్రతి వ్యక్తి జీవితంలో నిత్యం ఏదోరకము మార్పు కలగటం ప్రకృతి సహజం. ఈ మార్పులు చిన్నవి, పెద్దవి అనేక రకాల తీవ్రతతో వస్తాయి. మనకు వెంటనే తెలియని మార్పులు ఉంటాయి, తెలిసిన మార్పులుంటాయి. కిడాంబి రఘునాథ్, తెలుగు జ్యోతులతో సంబంధం వల్ల జరిగిన నాలోముఖ్యమైన మార్పు ఒకటి నేను చెప్పుకో గలను. తెలుగులో మళ్లీ వ్రాయటం ప్రారంభించాను రిగ్యులరుగా. అంతకుపూర్వం వ్రాయటం మానెయ్యలేదు కాని నాకు తోచినప్పుడు మాత్రమేఅప్పుడప్పుడు కవితలు వ్రాస్తూండేవాణ్ణి. ఈ కనక్షను ఏర్పడ్డాక తెలుగులో వ్రాయటం ఎక్కువయింది అని ఖచ్చితంగా చెప్పగలను. నాటినుంచీ నేటి వరకూ లెక్క పెడితే షుమారు డెభై తెలుగు జ్యోతులలో నా రచనలు పడ్డాయి. ఈయనతో పరిచయం అయ్యాక నేను రాసిన కవితలన్నీ ముందుగా తెలుగుజ్యోతిలోనే ప్రచురింపబడ్డాయి. ఎవరయినా నన్ను పలకరించి ''ఈ మధ్యన ఏమయినా కొత్త కవితలు రాశారా?'' అని అడిగితే, ''మీరు తెలుగు జ్యోతి తెప్పించుకోండి. నేను వ్రాసినవన్నీ ఆ పత్రికలో పడతాయి'' అని సమాధానం ఇవ్వటం నాకలవాటయిపోయింది.

అప్పటినుంచి ఇప్పటి దాకా వచ్చిన తెలుగుజ్యోతుల కాపీలన్నీ మా బేసిమెంటులో లైబ్రరీలో పదిలపర్చి ఉంచాను.

తెలుగు జ్యోతి వచ్చిన వెంటనే మా ఆవిడ లక్ష్మి చేతిలోకి వెళ్లిపోతుంది ముందు. రఘునాథ్ గారి ఎడిటోరియల్ ముందు చదివి తర్వాత మిగతావాటికేసి చూస్తుంది. ఆయన మాటలలో చెప్పాలంటే, ''ఇన్ని సంవత్సరాలుగా అమెరికాలో ఎన్నో ఒడుదుడుకులు తట్టుకుని ప్రతీనెలా క్రమం తప్పకుండా వెలువడుతున్న సంచిక ఇది.''

''తెలుగు జ్యోతి ఇటు అమెరికాకు, అటు తెలుగుసీమకు వారధిగా ఉండాలి'' అని ఆయన కోరిక. అందుకనే శ్రద్ధతీసుకుని ఆంధ్రదేశంలో వెలువడిన రచనలు, ఇక్కడి అమెరికా రచయితల రచనలు కలిపి పంపించడానికి ప్రయత్నించారు.

ఆంధ్రదేశం వెళ్లివచ్చిన ప్రతీసారి అక్కడి పరిస్థితుల్ని సూక్ష్మంగా వర్ణిస్తూ సంపాదకీయం వ్రాసేవారు. అక్కడి మార్పులు, కొత్తధోరణులు చూసి వచ్చి ''మనసంతా గగ్గోలుగా ఉంటుంది'' అని వ్రాశారు ఒకసారి. అయితే మార్పులు రాకూడదని కాదు ఆయన అభిప్రాయం. ''దేశకాల పరిస్థితులు ఎల్లప్పుడు ఒకటిగా ఉండవు. వాటికి తగినట్టు మనంకూడా మారిపోగలగాలి. అంటే క్రొత్తొక వింత, పాతొక రోత అని పాతవాటి నన్నిటిని తగలబెట్టమనికాదు. వాటిలోని మంచివి మన జీవిత విధానాలకు తగిన వాటిని ఉంచుకుని మార్పు తెచ్చుకోవాలి'' అని వ్రాశారు ఒక సంపాదకీయంలో. ''పాతవాసనలను మూతులుకట్టి బిగించి కొత్తసువాసనల జల్లులకు నాందిపలకడం సహజం'' అని ఆయనే ఒప్పుకున్నారు.

మనపిల్లలగురించి వారి జీవిత సమస్యలగురించి తాపత్రయపడుతూ ఉండేవారు. ''ఈమధ్య కొంతమంది యువతరంవాళ్ల నడవడికలో వారిమాటలలో కొంచం అపశృతి కనబడుతోంది. వినబడుతోంది. మనం మన వ్యాపకాలలో పడిపోయి పిల్లలను ఒక కంట కనిపెట్టక పోవడంలేదోమో! '' అని పెద్దవాళ్లని హెచ్చరించారు 1997లో ఒక సంపాదకీయంలో.

''ప్రజాసామ్యంలో ఏదయినా సాధించాలంటే ప్రతిమనిషి, ప్రతిచేయి ముఖ్యం'' అని ఆయన నమ్మకం. ''ప్రచ్ఛన్నంగా ఉండి తమాషాలు చూడకుండా, ప్రత్యక్షంగా అన్నింటిలోనూ పాల్గొని తగురీతిని సలహాలను ఇచ్చి రాబోయే తరాలకు మార్గదర్శకులు కావాలి'' అన్నారు.

తెలుగుజ్యోతిలో ప్రచురణలన్నీ తెలుగులోనే ఉండనక్కర్లేదు. ఇంగ్లీషులో కూడా ఉండటం అవసరం అని ఆయన ఉద్దేశ్యం. ''పిల్లలకి ముఖ్యంగా అవసరమైన విషయాలగురించి – అంటే మన సంస్కృతి, ఇక్కడి జీవిత సమస్యలూ, భవిష్యత్తుల గురించి – ఆంగ్లభాషలోనే వ్రాయటం మంచిది'' అని నేను ఇంగ్లీషులో వ్రాసి పంపిన వ్యాసాలుకూడా వేసుకున్నారు చాలాసార్లు.

తాత్త్విక ధోరణిలో ఒకసారి వ్రాస్తూ ''మన ప్రమేయంలేకుండా మనల్ని నడిపించే అతీత శక్తి మరొకటున్నది. అది మనకు కనపడకుండా మనలను నడిపిస్తుంది. కాబట్టి దాన్ని గుప్పెట్లో పెట్టుకోవడమెలా అనేది ప్రశ్న'' అన్నారు. మనకి సాధ్యం కాని పని తప్పించుకు తిరగకుండా పూనుకుని పని చెయ్యాలి మనం అంతా అని ఆయన నిత్యం పలికే మాటలు. తన అభిప్రాయాలని అనుమానం లేకుండా, సందర్భోచితంగా ధైర్యంగా తెలియ చెయ్యగలిగే అలవాటుకల వ్యక్తి.

''మీ నేస్తం, కి.ర. '' అని సంతకంతో వ్రాసిన వీరి సంపాదకీయాలు కొన్ని మళ్లీ ఒకసారి చదివి నేర్చుకోవలసిన విషయాలు చాలా ఉన్నాయి.

## అనంతదూరంలోని రఘునాథ్‌గారికి ఆర్ద్ర నివాళి

- తెన్నేటి సుధాదేవి

వారానికోసారి అమెరికా న్యూజర్సీ నుంచి ఫోన్ రావడం తప్పనిసరి. ఆ ఫోన్ రఘునాథ్‌గారు చేస్తారు. రామరాజు, రఘునాథ్‌గార్ల స్నేహం అలాంటిది. అందులో అనేక అంశాలు. వికలాంగుల పాఠశాలకు సంబంధించిన కష్టసుఖాలు, మంచి చెడ్డలు, సాంస్కృతిక కార్యక్రమాల విషయాలు, తెలుగుజ్యోతికి సంబంధించిన విషయాలు ఎన్నెన్నో ఎన్నింటిలోనో సలహాలు, సంప్రదింపులు.

అట్లాగే ఒకరోజు ఫోన్ వచ్చింది. ఒక గంటసేపు అనేక విషయాలు మాట్లాడారు. నేనూ మాట్లాడాను. అయితే అదే చివరి ఫోనని ఊహామాత్రంగా కూడా తెలియదు. ఆతరవాత సరిగ్గా ఒక వారానికి ఫోన్ వచ్చింది. రఘునాథ్‌గారు ఇక లేరని సమాచారం. నమ్మలేకపోయాం. దిగ్భ్రాంతి కలిగింది. షాక్ అయినాం. ఎక్కడో అమెరికాలో మరణించారు. చూసే అవకాశం కూడా లేదు. ఎంత హఠాత్తుగా మాయమయ్యాడో - ప్రభగారిని ఏమని ఓదార్చాలి? వాళ్ళమ్మాయి ఉషతో ఏం మాట్లాడాలి? ఎవరూ తీర్చలేని బాధ - పూడ్చలేని లోటు. రోజులు గడిచిపోతున్నై. స్మృతుల్లో మిగిలిన రఘునాథ్‌గారిని అనేక సందర్భాల్లో తలుచుకుంటూ ఉండటమే మిగిలింది. ఎంత మందికి ఆయన ఆర్థికంగా, హార్దికంగా సాయంచేసిన మంచి మనిషి. బిజినెస్ పనుల్లో ఎప్పుడూ అనేకచోట్ల తిరుగుతూ కూడా ఒక్క నిమిషమైనా వృధాచేయని బిజీ మనిషి. కచ్చితంగా నిజాయితీగా మాట్లాడటం ఆయన ప్రవృత్తి.

అమెరికాలో వారింటికి ఎప్పుడూ ఎవరో ఒకరు వచ్చిపోతున్నా ఏమాత్రం విసుగు లేకుండా నిరంతరం మర్యాదగా ఆహ్వానిస్తూ వారికి రావలసిన ఆతిథ్యం అందించడంలో ప్రభ, రఘునాథ్ ఇద్దరూ - వాళ్ళకి వాళ్ళే సాటి.

ఎంతపని వత్తిడి ఉన్నా తెలుగు జ్యోతి పత్రికను తీర్చి దిద్దడం ఆయన పట్టుదలకు, ఆసక్తికి నిదర్శనం. తెలుగు భాషంటే ఎంత ప్రేమో, ఎంత ఇష్టమో అమెరికాలో ఉన్న తెలుగుకు సేవ చేయాలనే ఆకాంక్ష. అందుకు తనవంతుగా చేసే కృషి రఘునాథ్‌గారిని తెలిసిన అందరికీ తెలుసు.

మనవడితో హాయిగా ఆడుకోవలసిన రఘునాథ్‌గారు పిల్లవాడికి ఆ అనుభూతి పూర్తిగా అందించకుండానే నిష్క్రమించారు. మా కుటుంబానికి అత్యంత ఆప్తులు, ఆత్మీయులు అయిన రఘునాథ్‌గారు లేని లోటు ప్రతిక్షణం గుర్తొస్తూనే ఉంది. సహృదయులైన , రఘునాథ్‌గారికి ఆర్ద్రహృదయంతో వంశీ రామరాజుగారూ, నేనూ అంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నాము.

Jnanpith Awardee

Dr. C. Narayana Reddy, M.P.

M.A. Ph.D. D.Lit.

CHAIRMAN

Andhra Pradesh State Cultural Council

Government of Andhra Pradesh

Kalabhavan, Hyderabad – 500 004

Phone: (O) 3214603, ® 3548451

Fax: 321 4603

జ్ఞానపీఠ అవార్డు గ్రహీత

డాక్టర్ సి. నారాయణ రెడ్డి, ఎం.పి.

ఎం.ఎ. పి.హెచ్.డి. డి.లిట్

అధ్యక్షులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

కళాభవన్, హైదరాబాదు - 500 004

ఫోన్ (అ) 3214603 (ఇ) 3548451

ఫాక్స్ (అ) 321 4603


తేదీ. 04.12.2003

శ్రీ భావరాజు మూర్తి గారికి,

మీరు డా. కిడాంబి రఘునాథ్‌గారి స్మృతి చిహ్నంగా "తెలుగు జ్యోతి" పత్రిక ప్రత్యేక సంచికను ప్రచురించాలని సంకల్పించడం సముచితంగా ఉంది.

డా. రఘునాథ్ నిజాం కళాశాల హైదరాబాద్‌లో నా ప్రత్యక్ష విద్యార్థి. తరువాత ఇంజనీరింగ్ డిగ్రీ అందుకొన్నాడు. అమెరికాలో స్థిరపడ్డ తరువాత తెలుగు భాషా సాంస్కృతిక కార్యక్రమాలకు ర్థికంగా, హార్థికంగా దోహదం చేశాడు. సౌర విద్యుత్ రంగంలో ప్రవీణుడుగా వివిధ దేశాలను సందర్శించి దాని వినియోగానికి ప్రేరకుడయ్యాడు.

నిర్మల శీలం, నిండు హృదయం కలిగిన మా కిడాంబి రఘునాథ్ స్మృతికి ఇదే నా అక్షరాంజలి.

(డా. సి. నారాయణ రెడ్డి)

శ్రీ భావరాజు మూర్తి,
231, మార్షియా వే,
బ్రిడ్జ్‌వాటర్, ఎన్. జె. 08807
యు.యస్.ఎ.

## My Friend Raghunath "*Chiranjeevi*"

**- Dr. Rama K. Jonnada, Morristown, NJ**

The passing away of Raghunath was a great loss not only to his family but to our Community as well. Raghu was a man of vision and pursued his vision with great energy and motivation. The beneficiaries of his efforts are children – our second generation.

My association with Raghu started in the late 1970's when I ventured to organize a concert by the great Veena Vidwan Chittibabu in New Jersey. This was the first Carnatic music concert ever organized in New Jersey.

Many people discouraged me saying that it will be a failure. At that time, I met Raghu in Hoboken. At that time, he was a graduate student at Stevens pursuing his Ph.D. He, his wife Prabha and their family friend Simanthini helped immensely in making the concert a great success.

Later, we organized concerts by Bala Muralikrishna, Nedunuri, Dorai Swamy, Mandalin Srinivas, Dwaram Mangathayaru, etc. As we were pursuing these endeavors, we started discussing about our children and how to pass our culture, music, dance, drama and other traditions to them.

Raghu and I met in Dr. Bhavaraju's house to crystallize a plan. The result was the creation of the Telugu Fine Arts Society

Common characteristics of the functions organized by the association was the participation by a large number of children of all ages. We started publishing *Telugu Jyothi* as the association's monthly magazine. TFAS and Telugu Jyothi became integral parts of our daily lives. It was Raghu's vision that made this all possible.

How do we carry Raghu's legacy forward? That responsibility falls on our second generation. The professional, economic, political and social environment of 1980's when we (the first generation) ventured to create these institutions, programs, etc. is quite different from to-day. The second generation should get involved and shape these associations to meet their needs and of their children (third generation). This is how we should remember Raghu.

Raghu is *Chiranjeevi* !

---

## A Multifaceted "GEM" From Rayalaseema

**- Chaya & Chittaranjan, Hyderabad, AP, India**

Raghunath may have not born with a silver spoon, but has inherited golden virtues from a noble parentage. He had a great spark and excelled in education both in India and abroad under great teachers. He faced difficult times during his early days in US, which taught him to adapt his professional skills to suit the changing times. The support received from his wife Smt Prabha garu, was indeed remarkable and gave him fulfillment to his ideals.






The couple soon became role models to many Andhras, who are settled in US. They were the first to reach out and extend a helping hand to many needy situations. Their bondage to Indian roots are well known and virtually recreated Andhara Pradesh in America. Simplicity and sharing qualities are the hall marks of "Kidambis" and thus added value to their life through social service.

Raghunath was a perfectionist and his professionalism, punctuality and perseverance are well known.as a founder member of Telugu Fine Arts Society, New Jersey, he was the lifetime Editor of "Telugu Jyothi" and immensely contributed to the cause of Telugu Literature. His daughter Usha's wedding and his Grandson Srinath's cradle ceremony celebrated at Hyderabad show his love for Indian roots and traditions.

Smt Prabha garu devoted her spare time in teaching Carnatic Classical Music to several students and rendered great service in the promotion of fine arts in US since 1982. We always stayed at their New Jersey home, which hosted many literary and cultural personalities. Their affections and simple life style made us feel at home.

Kidambis recent visit to India was a pilgrimage to south Indian temples and a fond farewell to all his friends and relatives. On my persuasion, Sri Kidambi purchased a house at Jubilee Hills and became my immediate neighbor, which was converted in to a nursery of hundreds of plants. The fruit bearing and Flower plants greet us every morning reminding of the taste of Raghunath's kind deeds and the fragrance of his friendship.

Our compliments to TFAS for bringing out a Special Issue of "Telugu Jyothi" and for giving us an opportunity to convey our sentiments and kindest memories of this unforgettable personality.














VEGESNA FOUNDATION
HOME FOR THE (DIS) ABLED
BY
Dr. RAGHUNATHAN KIDAMBI







































**The Telugu Fine Arts Society Inc**

**And**

**Hindu Temple and Cultural Society of USA Inc**

**In co-operation with**

**The Telugu Cultural Centre**

**Cordially invite you to**

**Celebrate**

# Sangeetha Murthythraya Dinothsavam



## Sangeetha Gnanamu Bhakthivina Sanmargamu Galade Manasa

**On Saturday March 13, 2004**

at Sri Venkateswara Temple and Community Centre
780 Old Farm Road, Bridgewater, NJ 08807

| | |
|---|---|
| **8:30 am** | **Puja** |
| **9:00 am** | **Group Singing of Trinity Compositions** |
| | **Vathapi Ganapathim Bhaje** |
| | **Jagadanandakaraka** |
| | **Sadhinchene** |
| | **Endaro Mahanubhavulu** |
| | **Kamakshi (Swarajathi)** |

**FOLLOWED BY GROUP SINGING**

***ANY TEACHERS INTERESTED IN PARTICIPATING ALONG WITH THEIR STUDENTS IN GROUP SINGING , MAY PLEASE CONTACT***

***Radha Kasinadhuni (973) 366-2177***

**BEFORE FEBRUARY 5th, 2004.**

**THREE SOLO MINI CONCERTS FORM PART OF THE PROGRAM**

**5.30 PM** **End**


**For further information, please call:**

| | | | | | |
|---|---|---|---|---|---|
| Bharati Bhavaraju | (973) 334-4586 | T.V.Krishna | (973) 927-1662 | Satyaveni Rao | (973) 615-2887 |
| Simanthini Kauta | (908) 234-1360 | Krishna Pamidimukkala | (201) 262-1658 | Manu Das | (732) 463-8832 |

**For directions call the temple at (908) 725-4477**

**Visit temple web site @ www.venkateswara.org or TFAS web site @ www.tfas.net**

Legislative District 17



# Assemblyman Upendra J. Chivukula (D)

**DISTRICT OFFICE ADDRESS:** 888 Easton Ave. Somerset, NJ 08873

**PHONE NUMBER:** (732) 247-3999
**FAX NUMBER:** (732) 247-4383
**E-MAIL ADDRESS:** AsmChivukula@njleg.org

## Dr. Kidambi Raghunath

Dr. Kidambi has been a terrific community leader and advocate for the promotion of Telugu Culture in New Jersey. I have known him for nearly 10 years and has been a very good supporter of me as a continued public service. After my election to the NJ State Assembly, I visited Andhra Pradesh in August 2002. He organized my trip to visit a few key organizations, such as the Vaigeshna School for the Handicapped near Hyderabad.

Dr.Vamsee Ramaraju, a very good friend of Dr. Kidambi has undertaken a noteworthy cause of helping handicapped children and instilling cultural values and human dignity. Dr. Kidambi has coordinated many fundraising efforts both in the U.S.A. and India. I truly respect him for his commitment and dedication to noble causes, such as the Vaigeshna School. I have known him as the Editor of Telugu Jyothi, a literary magazine published by TFAS, New Jersey, in which he wrote about political involvement of our community citing my election as the mayor of Franklin Township.

He was a recipient of many awards--Vamsee Gold Medal for Social Service, TLCA Award for Excellent Service, TFAS Award for Editorship, Delhi Telugu Association Ugadi Puraskar, AP Govt. Distinguished Telugu Award, Kalanilayam Visishta Puraskar, Vemuri Chandravathi Ramanadham Memorial Trust Award etc.

As the President, International Products & Technology Exchange, Inc. Piscataway, NJ, and as an advisor to me he began promoting business activities between New Jersey and Andhra Pradesh. Due to his premature death, he had a lot of unfinished business and I miss him very much along with the community.

*(Upendra J. Chivukula)*

# Biography of Dr. Kidambi Raghunath

Dr. Kidambi Raghunath, a house hold name for a large Telugu community, President, International Products and Technology Exchange, and a metallurgist of international repute passed away on October 25th, 2003, in South Plainfield, New Jersey, USA. He survived by his wife Prabha, daughter Usha, son in law Shamsundar, and grandson Srinath.

Dr. Raghunath was born to Sri Kidambi Narasimhacharyulau and Smt Ambujamma in 1944. Hailing from a small town Vanaparthi in Mehaboobnagar, Andhra Pradesh in India Dr. Raghunath obtained M.Sc. from Osmania University in 1964, M.Tech from Indian Institute of Technology, Kanpur in1968, and Ph.D. in Materials and Metallurgical Engineering from Stevens Institute of Technology, Hoboken, NJ in 1977.

Dr. Raghunath contributed extensively to the field of solar selective coatings. He designed, manufactured and marketed solar selective coating material in over 40 countries including India. His improvements to the solar selective coatings made it possible to offer a 30-year warranty on products using the technology. He was also involved in the design of continuous plating operation and wastewater treatment. He marketed and sold material for photo-voltaic modules exclusively to India and metal and metal oxide powders worldwide.

Dr. Raghunath's other areas of research included improvement to the mechanical properties of Nickel Electro deposits for which he received a grant from the America Electroplating Society and he was awarded a Ph.D. His research findings on the surface tension characteristics of tungsten and corrosion phenomenon of other high temperature materials were well received by his fellow scientists. He was an expert environmental issues concerning Electro deposition.

While he is famous in his profession in materials and metallurgy, his greatest possession was enrichment of Telugu culture. Dr. Raghunath was appointed as the Life-Time editor for Telugu Jyothi, a largely circulated monthly magazine since 1984. A great organizer of Indian functions and celebrations, he held several distinguished positions -- member, coordinator, chairman of numerous committees and conventions related to culture, literature and business over a period of three decades in USA and in India. The following positions he held were the most notable:

- 1984 - Editor, Telugu Jyothi, a literary magazine published by TFAS, New Jersey.
- 2001 Chairperson, Souvenir Committee, 13th TANA Conference, Philadelphia, PA.
- 2001 Co-Chairperson, 2nd Business Entrepreneurs Conference, GOPIO, NY.
- 2000 Member, International Telugu Institute, Telugu University, Hyderabad, AP.
- 1998 - 2000 Board of Trustee, Sri Ranganatha Temple, Pomona, NY.
- 1993 Co-Convener, First World Telugu Convention, New York, NY.
- 1991 Chairperson, Miss/Mr. TANA Pageant, Atlanta, GA.
- 1989-91 Chairperson, TANA Commerce Committee.
- 1989 Chairperson, First Overseas Indians Business and Technology Exposition, NY.
- 1988 Chairperson, Miss/Mr. TANA Pageant, St. Louis, MO.
- 1983 Christened the name TANA Patrika and wrote its First Editorial.
- 1980 Chairperson, Reception Committee, First Asian Indian Convention, New York.
- 1979-1983 Editor, Telugu Velugu, a news letter published by TLCA, New York.
- 1977 Member-in-charge, Cultural Activities of First TANA Conference, New York.
- 1972 Organized and participated in several cultural events in the Tri-state Area.

In his untiring efforts to promote Telugu culture and literature he helped organize tours/functions of several celebrities like Mandolin Srinivas, Dr. Vempati Chinna Satyam, Dr. S. P. Balasubrahmanyam, Dr. C. Narayana Reddy, Dr. Pappu Venugopala Rao, Ms. Shobha Naidu, Ms. Alekhya Punjala, Ms. Vedavathi Prabhakar, Dr. M. Chenna Reddy. His contributions and help to establish Vegesna Padmavathi School for handicapped in Hyderabad is one of the well-known examples of his philanthropy.

Dr. Raghunath received several awards for his philanthropic and charitable services and some of the significant awards were, Vamsee Gold Medal for Social Service, TLCA Award for Excellent Service, TFAS Award for Editorship, Delhi Telugu Association Ugadi Puraskar, AP Government Distinguished Telugu Award, Kalanilayam Visishta Puraskar, and Vemuri Chandravathi Ramanadham Memorial Trust Award.

Dr. Raghunath believed that Language and dress, traditions and philosophy, music, dance and writings are basic tenets of any culture and if the culture has to survive, these values must be nourished and preserved. He was proud to be a born as Telugu person. Through TANA, his only goal was to inculcate in Telugus who immigrated to or are born in US, affection towards Telugu language, its traditions and its genre so that the Telugu flag furls high forever.

Dr. Kidambi Raghunath was a guide, philosopher, guru, and role model for many people settling and prospering in USA. His sudden departure leaves a great void for many immigrant Telugus in USA. His life and activities are inspirational to all immigrants who are interested in Telugu literature and culture.

The Carnatic Music Association

of North America, Inc.

**President:** Dr. Soundaram Ramaswami
**Vice President:** Mr. Aravind Narasimhan
**Secretary:** Dr. P.N. Aruna
**Treasurer:** Mrs. Mangalam Chidambaram

**Other Trustees:** Mrs. Asha Janardhan, Mr. Sankar Narayanan, Mr. Rajesh Parthasarathy, Mr. R.V. Ramanan, & Mr. G.S. Subbiah

To:
The Board of Directors & Members
Telugu Fine Arts Society (TFAS)

Subject: Dr. Kidambi Raghunath

Dear Friends,

On behalf of the Carnatic Music Association, I wish to place on record our heartfelt sorrow and condolences at the demise of our former trustee Dr. Kidambi Raghunath. Although Dr. Raghunath is more known for his work in TFAS, his interest in the community and love for the fine arts were not bounded by any language, region, or sub-culture. He was a humanitarian in the full sense of the term, an intellectual, and a great volunteer. We remember him for his many services to our association and to Carnatic music. We pray that his soul may rest in peace and that the Almighty may grant his dear and near ones the strength to bear this tragic loss.

Yours Sincerely,

Soundaram Ramaswami

Soundaram Ramaswami
For the Board of Trustees, CMANA

1049 Hillcrest Drive
Neshanic Station, NJ 08853
Email: president@cmana.org

# ఆత్మీయతకు మరో పేరు శ్రీ కిడాంబి రఘునాథ్

– దివాకర్ పేరి, Dayton, NJ

శ్రీ రఘునాథ్ గారి పేరు తలచుకోగానే ఎవరికయినా గుర్తు వచ్చేది వారి ఆప్యాయత, ఆదరణ. కొత్తవాళ్ళని కూడా చిరకాల స్నేహి తుల్లా పలకరించి ఆదరించేవారు. ఇతను "మన" దివాకర్ అనో, వీరు "మన" చిత్తరంజన్ గారు అనో పరిచయం చెయ్యడం ఆయన "మన"స్సు లో మనపై వుండే స్నేహభావం వ్యక్తమయ్యేది. నాకు ఆయనతో దశాబ్దం పైగా పరిచయం వుంది. శ్రీ రఘునాథ్ గారితో పరిచయం, ఆయనతో తెలుగు జ్యోతికి పనిచెయ్యడం నా అదృష్టం గా, నాకు దక్కిన వరంగా భావిస్తాను. శ్రీ రఘునాథ్ గారిలో వుండే ప్రత్యేకత ఏమిటంటే మనం ఆయనకి పరిచయమైతే ఆయనకి పరిచయం వున్న వాళ్ళందర్నీ మనకి పరిచయం చేసేవారు. దానితో మనందరం ఒక స్నేహమాలికలా అయిపోతాం. రూపెత్తిన స్నేహం ఆ మహామనిషి. ఈనాడు ఆయన మన మధ్య లేకపోవటం మన దురదృష్టం.

"అయోగ్య పురుషోనాస్తి, యోజక స్తత్రదుర్లభః" అన్నట్లు అటువంటి అపురూపమయిన యోజకులు శ్రీ రఘునాథ్ వీడెందుకూ పనికిరాడని ఎవ్వర్నీ నిర్లక్ష్యం చెయ్యడం వారి ప్రవృత్తి కాదు. అందర్నీ కలుపుకుని ఎవరు ఎలాంటి పనికి యోగ్యులో నిర్ణయించి, వారిని ఆ పనిమీద నిమ్మతించడంలో రఘునాథ్ గారు సిద్ధహస్తులు. తొంభయ్యవ దశకం మొదట్లో శ్రీ పరంజ్యోతి, నిర్మలగారు, కృష్ణ గారు, శ్రీ భావరాజు గారు వంటి మిత్రుల్ని కూడగట్టి పసందయిన వంటలు వండి వడ్డించి మరీ తెలుగు పండగల్ని జరిపించడం నాకు గుర్తు. అప్పుడు తెలుగు సారస్వత సంఘం వేడుకలు సరదాగానే కాకుండా "సరసం" గా కూడా వుండేవి.

"యోగః కర్మసు కౌశలం" అంటుంది శ్రీమద్భగవద్గీత. శ్రీ రఘునాథ్ కార్య నిర్వహణ సామర్థ్యం గల కర్మ యోగి. ప్రవాసాంధ్రుడు, విదేశాంధ్రుడై ఆంధ్రత్వానికే వన్నె తేవాలనేది ఆయన ధ్యేయం. ఆయన సంపాదకత్వంలో వచ్చిన "సురభి"- తెలుగుపలుకు 13వ సంచికకోసం ఆయన పడ్డ శ్రమ మాటలకందనిది. ఇక్కడ స్థిర పడ్డ తెలుగు రచయితల రచనలు వాళ్ళని అడిగి తెప్పించి ప్రచురించారు. "అమెరికాలో వున్నా మనవాళ్ళు తెలుగు మర్చిపోలేదని - స్వదేశాంధ్రు లకి దీటుగా తెలుగులో రచనలు చేయగలరని" అందరికీ తెలియా లని ఆయన తపన. ఎక్కడ తెలుగు వాళ్ళు పత్రిక పెట్టుకుంటామన్నా , సంఘం పెట్టుకుంటామన్నా ఆయన వాళ్ళకి కావలసిన సహాయం చేసి, ఆ సంఘాలు-పత్రికలు వృద్ధిలోకి వస్తూంటే చూసి ఆనందించేవారు. పరోపకారం విషయంలో ఆయన ముందుండే వారు. ఎవరయి నా వచ్చి ఎదయినా సమస్య చెపితే - అది ఎల్లా పరిష్కరించాలనేదే కాకుండా ఎవరిని కలిస్తే పని అవుతుందో కూడా చెప్పేవారు. అల్లాగే ఎవరయినా ఎదయినా పనిమీద వెళితేనో, లేక ఫలాని వాళ్ళని కలవా లంటేనో ఈపని మనవల్ల అవుతుందా, ఆయన ఎవరో మన మాట వింటాడా అని శషభిషలకి పోకుండా "ఏమిటయితే, బయలు దేరదామా" అని అన్నింటికీ ఉత్సాహంగా ముందుండేవారు.

తెలుగు జ్యోతి రఘునాథ్ గారి మానస పుత్రిక. ఆయన జీవితంలో అన్నింటి కన్నా మిన్నగా తెలుగు జ్యోతిని అభిమానించేవారు. జ్యోతి ఎవరు చదువుతున్నారు, వాళ్ళ అభిప్రాయమేంటి అని ఆయన తరచు వాకబు చెయ్యడం జరిగేది. ఎవరయినా జ్యోతి తీరుతెన్నులు మార్చాలని ప్రయత్నించినా ఆ-యనకి విపరీతమయిన కోపం వచ్చేది. ఒకసారి "ఎందుకు రఘునాథ్ గారూ, వీళ్ళందరితో అనవసరమయిన స్పర్థలు. చిన్న చిన్న మార్పులు చెయ్యరాదా? వాళ్ళకికూడా తృప్తిగా వుంటుంది." అన్నా. దానికి ఆయన నవ్వేసి, "జ్యోతికి ఏం తక్కువ యిందని మార్పులు చెయ్యాలి." అని ఆంధ్ర సచిత్ర వారపత్రిక వుదా హరణ ఇచ్చారు. - ఆ గొప్ప పత్రిక ఇతర పత్రికలతో సర్క్యులేషన్ కోసం పడ్డ పాటీ తద్వారా దాని సాహిత్యపు విలువల్లో వచ్చిన మార్పులు, తదనంతర స్థితి తెలిసిన వాళ్ళకి ఇంక ఏమీ చెప్పక్కరలేదు. అందరూ మెచ్చిన "జ్యోతి"కి మార్పులనవసరమని చదువరులు మెచ్చే సాహిత్యమే తప్ప తళుకు-బెళుకులవసరం లేదని ఆయన అభిప్రా యపడేవారు. జ్యోతిలో ప్రచురించే నలభయి పేజీల్లో ప్రకటనలు వగైరా పోగా, ఎంతవీలయితే అంత ఎక్కువగా సాహిత్యం ఇవ్వాలి అని తాపత్రయపడే వారు. రెండు లైన్‌లు ఖాళీ వదలడం ఇష్టం లేక పేజీ లేఅవుట్ మార్చిన సందర్భాలు అనేకం. అలాగే అమెరికాలో నివసిస్తున్న వారి రచనలు ప్రచురించాలని రఘునాథ్ గారు ఎన్నో ప్రయత్నాలు చేసేవారు. ఒకసారి ఒక రచయిత్రి పంపిన రచనలో తెలుగు కన్న ఇంగ్లీషు ఎక్కువగా వుందని ఆ కారణంతో తిప్పి పంపించమటే "అసలు ఇక్కడ వాళ్ళు రాయటమే తక్కువ. నువ్వు దీన్ని తెలుగులో తిరగరాయ" మని పురమయించారు.

తెలుగు వాళ్ళు కలిసినప్పుడు తెలుగు మాట్లాడుకోవటం, తెలుగు వాళ్ళ పిల్లలకి తెలుగు నేర్పించడంలాంటి విషయాలమీద ఆయనకి మక్కువ ఎక్కువ. అయన అందర్నీ ఈ విషయాల్లో ప్రోత్సహించడమే కాకుండా ఆయన కూడా వారి కుమార్తె చి.ఉషకి చక్కని తెలుగు నేర్పించారు. నేనొక సారి "రఘునాథ్‌గారూ, మా పిల్లవాడు తెలుగు మాటలాడేటట్లు చేయటం ఎలా?" అని అడిగితే, "వాడు ఇంగ్లీషులో మాట్లాడినప్పుడు మీరిద్దరూ సమాధానం చెప్పకుండా మౌనం వహించండి" అని చెప్పారు. చిట్కా చక్కగా

పనిచేసింది. తెలుగు సారస్వత సంఘ సమావేశాల్లో కూడా పూర్తిగా తెలుగు లోనే సభ్యులు ప్రసంగించేలా అందర్నీ ప్రోత్సహించేవారు.

మనందరికీ ఆత్మీయుడు, మార్గదర్శి అయిన శ్రీ రఘునాథ్ గారు చిన్నవయస్సులోనే అకాల మృత్యు వాతపడ్డం వారి కుటుంబ సభ్యులకీ, తెలుగు సారస్వత సంఘానికీ, తెలుగు జ్యోతికే కాకుండా యావత్ అమెరికాంధ్రులకే తీరని లోటు. ఆయన జీవితం లోనే కాకుండా ఆశయాల్లో, ఆచరణలో కూడా అర్థాంగి అయిన శ్రీమతి ప్రభగారికి, వారి కుమార్తె ఉషకు నా ప్రగాఢ సానుభూతి తెలుపు తున్నాను. ఆయన లేని లోటు తీర్చలేనిది. ఆయన - ఆదర్శాలు ఆశయాలు విస్మరించరానివి.

వారి పార్థివ దేహం చ్యుతమయినా వారి ఆశయాలు, ఆదర్శాలూ "జ్యోతి" రూపంలో మన మధ్యనే వుంటాయి. శ్రీ రఘు నాథ్ గారికి అత్యంత ప్రీతిపాత్రమయిన "జ్యోతి" ఎల్లవేళలా ప్రకాశించి ప్రవృద్ధ మయేలా చూడటమే మనం ఆ మహా మనిషికి అర్పించే శ్రద్ధాంజలి.

"నాస్తి తేషాం యశః కాయో జరామరణజం భయం."

---

## మా రఘునాథ్

- చిలుముల శాంతికుమార్

భౌతికంగా తాను అదృశ్యమైనా...
నిండైన తన రూపు, అపురూపమై
మా కనుల కదలాడుతూనే ఉంది

సరిక్రొత్త భాష్యాలు తానొలికించలేకున్నా...
తన సాహితీ సౌరభాలు, ఉచ్వాస నిశ్వాసలై
మా నాసిక సాగుతూనే ఉన్నాయి

తన మాటలింకా మౌనమే ఐనా...
తెలియజెప్పిన గొప్ప సూక్తులే, మంత్రాలుగా
మా నోట ఒలుకుతూ ఉన్నాయి

తన భాష ఇకపై నిశ్శబ్దమైనా...
తన మాధురీ భాష్యాలు, సంగీతమై
మా చెవిని సోకుతూ ఉన్నాయి

తన ఆప్యాయతా, ఆలింగనాలకిక మే నోచుకోకున్నా...
గత స్వర్నానుభూతులు, సంస్మరణమై
మా మేని పులకిస్తూనే ఉంది

పంచభూతాలలో తా లీనమైనా...
మా పంచేంద్రియాలలో, సజీవమై
తన ఆత్మ సాక్షాత్కరిస్తూనే ఉంది

## శ్రద్ధాంజలి

- రాధికా శాస్త్రి

నాభాష కడు గొప్పది,
నాజాతి కడు దొడ్డది,
పొట్టకోసం నేనీ మెరకకు వచ్చాను
అయినా పోయిందేమీ లేదు
అంటూ శంఖారావం చేశాడొకడు
సుమారు రెండు దశాబ్దాలక్రితం.

తెలుగు హృదయాలు మార్మోగాయి.
పదండి ముందుకు అంటూ తానే
నాయకుడై నడిపించాడొకడు
తెలుగులో తియ్యదనం అందరికీ
పంచాలని తపన పడ్డాడొకడు
ఆ తపన, తపస్సుల ఫలితమే
నేడందరూ ఖండఖండాంతరాల
కొనియాడే మన తెలుగు జ్యోతి .

తెలుగు కళాసమితికి వెన్నెముకై నిల్చి
తెలుగుల సంగీత సాహిత్య పిపాసకు
చేయూతనిచ్చి నిల్చాడొకడు
ఈ దేశం వచ్చే ప్రతి తెలుగు కళాభారతికీ
న్యూజెర్సీలో కిడాంబి వేసే ఆమోదముద్ర
కెనడీ ఎయిర్ పోర్టులో entry ముద్ర

అనేక ఒడుదుడుకులు తట్టుకుంటూ
తెలుగు కళాసమితి మాసపత్రిక
"తెలుగు జ్యోతి" పేరిట నడిపించాడొకడు
తానే సంపాదకత్వం వహించి
కడు సమర్థతతో, పటుత్వంతో
పట్టుదలతో సమిష్టి కృషితో
వెలువడే మన "జ్యోతి" -

దేశవిదేశాల్లో, అమెరికా తెలుగుల
కీర్తి, ప్రతిష్టల వెలుగు వెదజల్లే
మహోన్నత పతాకం - కిడాంబి బిడ్డ.

ఇద్దరు బిడ్డలకు జనకుడీతడు
ఒకర్ ఉషగా తన కన్నుల విందైతే,
జ్యోతిగా ఉయ్యాలలూగింది
- మరొక మానస పుత్రి.

ఆ తెలుగు జ్యోతి వెలుగు
నేడస్తమించింది.
" అయినా పోయిందేమీలేదు,
జ్యోతి పునాది బహుగట్టిది
అది ప్రజ్వలించే నిరంతర జ్యోతి -
పదికాలాల పాటు ప్రజ్వలిస్తూంటుంది" -
అంటూ దీవిస్తాడొకడు దివినుండి -
అతడే తెలుగు తల్లి ముద్దు బిడ్డ
శ్రీకిడాంబి రఘునాథనే కడు దొడ్డ వ్యక్తి.

# సంగీతాభిమాని కిడాంబిరఘునాథ్

-శంకర్ రావు పోలేపల్లి

రఘునాథ్ గారికి సాహిత్యం మీద ఎంత అభిమానముందో సంగీతం మీద కూడా వారికి అంత అభిమానముంది. కానీ మీకందరికీ తెలుగు జ్యోతి ద్వారా వారి సాహిత్య అభిమానం తెలుసును. వారి సంగీతాభిమానాన్ని గురించి కొంచెంగా తెల్పటానికి ఈ ప్రయత్నం.

మేము 1979లో బోస్టన్ నుంచి న్యూజెర్సీ వచ్చినప్పటి నుంచి రఘునాథ్, ప్రభగార్లతో మాకు పరిచయం. రఘునాథ్ గారు హైస్కూలు చదువులు కడపలో చేశారు. నేను కూడా కడపనుంచి కాబట్టి మా పరిచయం మరీ దృఢపడింది.

1979 నాటికి వీడీయోలు ఇంకా రాలేదు. తెలుగు సినిమాలు అసలే అరుదు. రేడియోలో తెలుగు పాటలు వేయటానికి Columbia University India Club వారు మూడు నెలలకు ఒకసారి ఒక గంట వ్యవధి ఇచ్చేవారు. ఈ సంగీత రూపకం సీమంతినిగారు, రఘునాథ్‌గారు ఆధ్వర్యంలో జరిగేవి. సీమంతిని, కొల్లూరి గిరిజ, కల్పకంరావు, ఆరవపల్లి గోపాల్, రామసుబ్రమణ్యం, నేను, చలికొండ దుర్గాప్రసాద్, ప్రభ, చలికొండ రామకృష్ణ మొదలగు వారి సహాయంతో ఈ ప్రోగ్రాం చేసేవాళ్ళం. ఒక గంట ప్రోగ్రాంకి కనీసం 2 నెలలు రిహార్సల్స్ జరిగేవి. మేము పాడిన లలిత సంగీతంతో పాటు, రఘునాథ్ గారు కొన్ని చిన్నటి తెలుగు సినిమా పాటలు జోడించి రేడియోలో వేసేవారు. నాకింకా బాగా గుర్తు, రఘునాథ్ గారికి - బ్రతుకుతెరువు సినిమాలో "అందమె ఆనందం", మల్లీశ్వరి సినిమాలో "పిలిచిన బిగువటరా" పాటలు అంటే చాలా ఇష్టం.

